# మాజీ మంత్రి రజినికు వైకాపా అధినేత జగన్ పరామర్శ

**గుంటూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలకు అండగా నిలిచి ధైర్యంగా నిలబడాలని వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి రజిని కోరారు.మాజీ మంత్రి రజినిపై టిడిపి నాయకులు కార్యకర్తలు శనివారం చేసిన దాడిపై ఆదివారం ఉదయం జగన్ ఫోన్ ద్వారా పరామర్శించారు.రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలన నడుస్తుందన్నారు .చంద్రబాబు ఆటవిక పాలన చేస్తున్నారని శాంతిభద్రతలు కుప్పకూలి పోయాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులను అడ్డుపెట్టుకుని చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ పాలన పై ఎవరూ ప్రశ్నించకుండా దాడులు చేయిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఎల్లవేళలా ఉంటుందని కూటమి ప్రభుత్వ అరాచకాలను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ మంత్రి రజినికి వైకాపా అధినేత జగన్ ధైర్యం చెప్పారు..

గుంటూరు వార్త

## అభివృద్ధికి నోచుకోని

# విజయవాడ-రేపల్లె కృష్ణా కరకట్ట మార్గం

**ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల పరిధిలోని కృష్ణా కరకట్ట రహదారి మార్గం పూర్తిస్థాయిలో ఆధునీకరణకు నోచుకోనందున వాహన చోదకులు,ప్రయాణీకులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కృష్ణా కరకట్ట రహదారి పరిరక్షణ ప్రశ్నార్ధకంగా మారిందని ప్రజలు గగ్గోలుపెడుతున్నారు. కరకట్ట రహదారి సమస్యాత్మకంగా మారింది.వరదల ముంపును తట్టుకునేందుకు తగిన విధంగా కరకట్ట ఎత్తు పెరగడంలేదు.అనాడు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కరకట్ట రహదారిని ఏర్పాటు చేసినప్పటికీ నేడు మరమ్మతుల సమస్య వెంటాడుతోంది.**

**కొల్లిపర-ప్రభాతవార్త**

గతంలో ప్రయాణ సమయాన్ని ఆదా చేసేందుకు కీలకమైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. రహదారి వాహనాల రద్దీ పెరిగింది. యువత వేగవంతంగా ద్విచక్ర వాహనాలను పరుగుపెట్టించడంతో నాడు విజయవాడ పోలీస్ శాఖ ఉన్నతాధికారులు స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయించారు.కాలగమనంలో రహదారి మార్గం నాణ్యత దెబ్బతింది. విజయవాడ-అవనిగడ్డ, విజయవాడ-రేపల్లె కృష్ణా కరకట్ట రహదారి మార్గాలలో అవనిగడ్డ,రేపల్లె ఆర్టీసీ డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తున్నాయి.తెనాలి, విజయవాడ ఆర్డినరీ బస్సులు నడుపుతున్నారు.కృష్ణా నదికి చెరోవైపు ఏర్పాటు చేసిన కరకట్ట రహదారి మార్గాలు ప్రజలకు ఉపయోగకరంగా మారాయి.విజయవాడ-అవనిగడ్డ కరకట్ట మార్గం 68 కి.మీ దూరం ఉంటే విజయవాడ-రేపల్లె కరకట్ట మార్గం 72 కి.మీ దూరం ఉంది.విజయవాడ-రేపల్లె కరకట్ట రహదారిపై పలుచోట్ల గుంతలు,బీటలు ఏర్పడ్డాయి. అధ్వాన్నస్థితిలోని రహదారి ప్రాంతంలో బస్సుల,లారీల కమాన్ కట్టలు విరిగిపోతున్నాయి. రేపల్లె, భట్టిప్రోలు,కొల్లూరు,కొల్లిపర,దుగ్గిరాల,మంగళగిరి మండలాల ప్రజలు విజయవాడ నగరానికి తక్కువ సమయంలో చేరుకోవడానికి ప్రధాన మార్గంగా కృష్ణా కరకట్ట రహదారి అందుబాటులో ఉంది.ఇసుకలోడు లారీలు విపరీతంగా తిరగడం వలన రహదారి దెబ్బతింది.కరకట్ట రహదారికి రివిట్‌మెంట్ పనులు జరగకపోవడం వలన మెతకిచ్చి కరకట్ట వర్షాకాలంలో గ్రామాలలో నిల్వ చేరే వర్షపు నీరు కృష్ణానదిలో కలిసిపోయే విధంగా స్లూయిజ్ ఏర్పాటు చేశారు.కృష్ణానదిలోకి ఈ నీరు వెళ్ళకపోగా నదిలో నీటి మట్టం పెరిగినప్పుడు ఈ స్లూయిజ్ మార్గం నుంచి గ్రామాలలోకి నది నీరు ప్రవహిస్తోంది.మరింత సమస్యను ప్రజలు ఎదుర్కొంటు న్నారు. గతంలో ఓలేరు వద్ద కృష్ణానది కరకట్ట తెగినప్పుడు రేపల్లె పట్టణం వరదలో చిక్కుకుపోయింది. కరకట్ట పక్కనే అనధికారికంగా రొయ్యల చెరువులు సాగవుతున్నం దున కరకట్ట బలహీనపడి ముప్పు ఏర్పడింది. వరద ఉధృతిని కరకట్ట తట్టుకోలేక తెగిపోయింది. ఏనాడో కృష్ణానది కరకట్టను ఆధునీకరించి ఉంటే వరద ముంపు సమస్య ప్రజలకు ఏర్పడేది కాదు.కృష్ణానది కరకట్టను కనీసం 15 అడుగుల ఎత్తుకు పెంచితే ఎటువంటి సమస్యలు



నాణ్యతలేని చిప్స్‌కంకరతో రహదారి గోతులు పూడ్చిన దృశ్యం



కరకట్ట రహదారిలో గోతులు

రహదారి క్రుంగుతోంది.కొల్లూరు-ఈపూరు మధ్య కరకట్ట రహదారి మధ్యన కిలో మీటరు దూరం మరమ్మతుల కోసం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు కృష్ణానదీ పరిరక్షణ శాఖ జెఇ విజయరాజు ప్రకటించారు.అయితే మిగిలిన ప్రాంతాలలో రహదారి మరమ్మతుల మాటేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సంవత్సరాల తరబడి రహదారి మరమ్మతులు జరగని కారణంగా తరచూ జరుగుతున్న ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కరకట్ట రహదారిని పూర్తి స్థాయిలో ఎందుకు ఆధునీకరించరని ప్రజలు అడుగుతున్నారు.రహదారి మలుపులు ఉన్న ప్రాంతంలో సిగ్నల్స్ లేవు.రహదారి సూచికలు లేని కారణంగా వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయి.అనుమతి లేకుండా స్పీడు బ్రేకర్లు వేస్తున్నారు.వరదలు వచ్చినప్పుడు మాత్రమే హడావుడిగా ఇసుక మూటలు వేసి చేతులు దులుపుకుంటున్నారు.పెదకొండూరు నుంచి గొడవర్రు వరకు కట్ట రహదారి వెడల్పు చేయని కారణంగా వర్షాకాలంలో గోతులు,గతుకులపై డ్రైవింగ్ చేయలేక కరకట్ట రహదారి కిందకు దిగి ఓ గ్రామంలోకి ప్రవేశించి మరలా కరకట్ట రహదారిలోకి వాహనాల డ్రైవర్లు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



**కృష్ణానది కరకట్ట ఎత్తు 15 అడుగులకు పెంచాలి...**

అత్తలూరిపాలెం స్లూయిజ్ వద్ద కృష్ణానది మేటలు వేసింది. ముళ్ళపొదలు పెరిగిపోయాయి. తలెత్తవని సాంకేతిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు.వరదల సమయంలో మాత్రమే అధికారులకు కృష్ణా కరకట్ట గుర్తుకురావడం బాధాకరమంటున్నారు.

**అమరావతికి అనువైన మార్గం...**

విజయవాడ దగ్గర,గొడవర్రు నుంచి పెదకొండూరు వరకు కరకట్ట రహదారిని వెడల్పు చేయలేదు.వల్లభాపురం నుంచి అత్తలూరివారిపాలెం వరకు రహదారి మరమ్మతులకు చేరడంతో ముక్కతో కూడిన తెల్లటి చిప్స్ పోసి చదును చేశారు.వరదలను తట్టుకునే విధంగా రహదారిని అభివృద్ధి చేయడంలో భాగంగా నాలుగు లైన్ల రహదారిగా మార్పు చేసేందుకు ఏపీసీఆర్డీఏ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి వుంది.అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి నాలుగు లైన్ల రహదారి నిర్మాణంతో పాటు కరకట్ట ఎత్తు పెంచి సైడ్ వాల్స్ పెన్సింగ్ ఏర్పాటు చేసి కార్యాచరణలోకి తెస్తే విజయవాడ-రేపల్లె కరకట్ట రహదారి మార్గం ద్వారా అమరావతి రాజధాని ప్రాంతానికి,విజయవాడకు మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ఓలేరు, పెదపులివర్రు, దోనేపూడి, కొల్లూరు, చిలుమూరు, వల్లభాపురం, గొడవర్రు, చిర్రావూరు మీదుగా విజయవాడ నగరానికి బస్సుసౌకర్యం అందుబాటులో ఉన్నందున కృష్ణానది అందాలను వీక్షిస్తూ కరకట్ట రహదారిలో ప్రయాణించవచ్చు. పర్యాటక రంగం అభివృద్ధికి ఈ రహదారి మార్గం దోహదపడుతుంది.కృష్ణానది కరకట్ట,రహదారి అభివృద్ధిపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాలని కృష్ణానదీ పరివాహక ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## కృష్ణా నదిలో వైభవంగా నృసింహుని

# తెప్పోత్సవం

**మంగళగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మాఘ పౌర్ణమి సందర్భంగా సీతానగరం వద్ద కృష్ణా నదిలో మంగళగిరి పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి ంవారి తెప్పోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెప్పోత్సవం నందు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, విజయవాడ పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణమూర్తి, కార్యనిర్వాహణాధికారి శ్రీను నాయక్ లు విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఏర్పాట్లను ఏర్పాట్లను ఆలయకార్యనిర్వాహణాధికారి సునీల్ పర్యవేక్షించారు. ఈ కార్యక్ర మంలో ్మమంగళగిరి దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు కార్పొరేషన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## నగర కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరుకార్పొరేషన్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర కమిషనర్ కే. మయుర్ అశోక్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10.30 గంటలకు మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధిపతుల సమక్షంలో ప్రజల నుంచి నేరుగా అర్జీలను, ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని కమిషనర్ వెల్లడించారు.



నగరంలో ప్రధానమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహాశివరాత్రి తిరునాళ్ళకు

# గోవాడ ముస్తాబు

**అమర్తలూరు మండలం ఫిబ్రవరి1(ప్రభాతవార్త):** ఫిబ్రవరి15న జరగబోయే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా,గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తిరునాళ్లకు వచ్చే భక్తులకు ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,రేపల్లె సబ్ కలెక్టర్ ఎన్.రామలక్ష్మి పేర్కొన్నారు.ఆదివారం బాపట్ల జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన అమర్తలూరు మండలం,గోవాడ గ్రామంలో కొలువైన,శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో, రేపల్లె సబ్ కలెక్టర్ రామలక్ష్మి, డిఎస్పి ఆవుల సాంబశివరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. సభకు శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షులు పావులూరి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ, మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రధానంగా పోలీస్ శాఖ సందీప్ భద్రతలు లో ఎటువంటి రాజీ పడకుండా తమ విధులను నిర్వర్తించాలని అలాగే విద్యుత్ రెవిన్యూ ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉండి నిరంతరం క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఒకరికొకరు సమన్వయంతో దేవస్థాన సిబ్బందికి సహకరిస్తూ అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. డిఎస్పి సాంబశివరావు మాట్లాడుతూ,తిరునాళ్ల సందర్భంగా పోలీసు శాఖ తరపున పూర్తి బందోబస్తు నిర్వహిస్తామని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించమని శాంతి భద్రతల విషయంలో రాజీ పడే



మాట లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కారణంగా అధిక సంఖ్యలో మహిళలు పిల్లలు తిరునాళ్లకు స్వామి వారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని ఆర్టీసీకి ఎటువంటి ఆదాయం ఉండదని కావున బస్సులు నిలుపుకునే పార్కింగ్ స్థలం కోసం,రైతుల వద్ద నుండి భూమిని ఉచితంగా దేవస్థానం కమిటీ వారు ఇప్పించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఇంజనీరింగ్ శాఖ అధికారులు శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి మంతెన శ్రీనివాస వర్మ,చెరుకుపల్లి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,పలువురు ప్రభుత్వ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటికు రిమాండ్

**గుంటూరు (లీగల్), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీమంత్రి, వైసిపి నాయకులు అంబడి రాంబాబుకు రిమాండ్ విధిస్తూ గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ జి.స్రవంతి ఆదివారం రాత్రి 11:30 గంటలకు ఆదేశాలు జారీ చేశారు. నల్లపాడు పోలీసులు ఆయనపై రెండు కేసులు నమోదు చేసిన విషయం విదితమే. ఆదివారం సాయంత్రం నల్లపాడు పోలీస్ స్టేషన్ నుండి వజ్ర వాహనంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం జిల్లా కోర్టు ఆవరణలోని స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరు పరిచారు. రాష్ట్రవ్యాప్తంగా అంబటిపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయని పదేపదే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నట్లు పోలీసులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. సమాజంలో ఉద్రిక్తతలు పెంచడమే లక్ష్యంగా అంబటి తీరు ఉందని, సీఎం చంద్రబాబుపై అత్యంత అసభ్య పదజాలంతో దూషణలు చేస్తున్నారని, రెండు వర్గాల మధ్య వైషమ్యాలు పెంచి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. అంబటికి రిమాండ్ విధించకపోతే లా అండ్ ఆర్డర్ సమస్యతో పాటు, ఆయనకు ప్రాణహాని ఉందని పోలీసులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు చెలరేగే అవకాశం ఉందని, 14 రోజుల రిమాండ్‌తో పాటు పోలీసు కస్టడీ కోరారు.

**నన్ను ఇబ్బంది పెట్టారు,అంబటి :** అంబటి నల్లపాడు పోలీసులు శనివారం సాయంత్రం నుండి తనను ఇబ్బంది పెట్టారని అంబటి రాంబాబు మేజిస్ట్రేట్ స్రవంతి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల ఆదేశాలతో తన రెండు కాళ్ల చీల్చి బాధించారని పేర్కొన్నారు.సీనియర్ న్యాయవాది పొనవల్ సుధాకర్ రెడ్డి అంబటి రాంబాబు తరఫున వాదనలు వినిపించారు

# భగవాన్ శ్రీ సత్య శిరిడి సాయిబాబా 20వ వార్షికోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ

**మంగళగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దక్షిణ శిరిడీగా పేరుపొందిన పెదవడ్లపూడి గ్రామంలోని భగవాన్ శ్రీ సత్య శిరిడి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్స మహోత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్, పాతూరి నాగభూషణం ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో 20వ వార్షికోత్సవ మహోత్సవములను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటులను ఆయన పర్యవేక్షించారు.మంగళవారం ఉదయం 5 గంటల నుంచి కాగాడ హారతి తో మొదలై పాలాభిషేకం బాబా వారికి అన్నాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సినీ సంగీత గాయనీ గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ కళాకారులచే హాస్యవల్లరి, డూప్ స్టార్స్, మ్యాజిక్ షో తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వార్షికోత్సవ మహోత్సవమునకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు పలువురు ప్రముఖులు, పాల్గొంటారని పాతూరి నాగభూషణం తెలియజేశారు. అలాగే ఉదయం ఎనిమిది గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, స్వామి వారి భక్తులు విచ్చేసి బాబా వారి ఆశీర్వచనాలు తీసుకొని ఆయన కృపకు పాత్రులు కాగలరని ఆయన భక్తులకు మనవి చేశారు.



# శ్రీసాయి రాగాసంగీత కళాశాల పంచమ వార్షికోత్సవాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శ్రీసాయిరాగా సంగీత కళాశాల పంచమ వార్షికోత్సవాలు సంస్థ ప్రిన్సిపాల్ మునిపల్లె రమణి ఆధ్వర్యంలో ఉల్లాసంగా జరిగాయి.అతిధులుగా వినుకొండ శాసనసభ్యులు,వినుకొండ నియోజకవర్గ చీఫ్ విప్,ఆంధ్రప్రదేశ్,జి.వి.ఆంజనేయులు,అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్,డాక్టర్ జాస్తి వీరాంజనేయులు,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య పాల్గొని జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.తొలుత రమణి మునిపల్లె ప్రార్ధనాగీతంతో స్వరార్చన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# 270 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

**-పేద విద్యార్థులను ఆదుకోవడం ప్రశంసనీయం**
**-సమాజ హితం కోసం రామచంద్ర ప్రభు సంక్షేమ కార్యక్రమాలు**
**ఉపకార వేతనాల పంపిణీలో పలువురు వక్తలు**

**గుంటూరు ఫిబ్రవరి1 ,ప్రభాతవార్త :** గుంటూరు పట్టణంలోని ఆర్.అగ్రహారం లో రామనామ క్షేత్రం ప్రాంగణంలో ఆదివారం 270 మందిప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కృష్ణదేవరాయ ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థులకు పన్నెండు లక్షల పన్నెండు వేల అయిదు





వందల రూపాయలు చెక్కుల రూపంలో అందజేయటం జరిగింది.సభాధ్యక్షత వహించిన తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ తాను చదువుకునే రోజులలో కేవలం 16 రూపాయలు పదవ తరగతికి పరీక్ష ఫీజు కట్టలేని గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నానని, బీటెక్ ఇంటర్ చదివే రోజుల్లో గవర్నమెంట్ నుంచి వచ్చిన 450 రూపాయల ఉపకార వేతనాలతో చదువుకుని జీవితంలో స్థిరపడ్డాక మరలా తిరిగి సమాజానికి ఇవ్వాలనే ఉద్దేశంతో 199596 లో ఇద్దరు విద్యార్థులతో మొదలుపెట్టి, నేటికి సుమారు 40 వేల మంది విద్యార్థులకు 23 కోట్ల రూపాయలు ఉపకార వేతనాలుగా కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టు ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. మేజర్ కాంట్రిబ్యూషన్ తులసి సీడ్స్ సమకూరుస్తుందని దానితో పాటుగా గుంటూరు నగరంలోని కొంతమంది సమాజ హితం కోరే పెద్దలు ఈ కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టులో సభ్యులుగా చేరి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ద్యార్థులందరూ కూడా ఉన్నత స్థితికి వచ్చిన తర్వాత సమాజ హితం కోసం ఇదే విధంగా సేవా కార్యక్రమాలు జరిపి భరతమాత రుణం తీర్చుకోవాలన్నారు. భవిష్యత్ లో ఏమి కావాలనుకుంటున్నారో క్షణమే నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తామిచ్చే ఉపకారవేతనాలు దానం లేదా సహాయం అని తాము అనుకోవడం లేదని ,భవిష్యత్ లో చేయబోయే దేశసేవకు పెట్టుబడిగా మాత్రమే భావిస్తున్నామన్నారు.ఏటుకూరి మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య మాట్లాడుతూ ఎవరి స్వార్థం వారు చూసుకునే ఈ రోజుల్లో తులసి రామచంద్ర ప్రభు స్వయంగా సంపాదించిన డబ్బుతో నిస్వార్థంగా కొన్ని కోట్ల రూపాయలను పేద విద్యార్థులకు ఉపకారవేతనాల రూపంలో పంచి పెడుతున్న తులసి రామచంద్రప్రభు వంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారన్నారు. ఆయన ఆశయాన్ని అర్థం చేసుకుని వారు అందించే ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని సమాజానికి మేలు చేయాలని కోరారు.ఎటువంటి ప్రత్యక్ష రాజకీయాలలో లేకపోయినా యువతకు విద్య, ఉద్యోగ విషయాలలో తోడ్పడుతూ, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు, వారి సహాయార్థమై ప్రభుత్వానికి లక్షల రూపాయలను వెచ్చిస్తూ, ఇంకా ఎన్నో రకాలుగా ప్రభు ప్రజాసేవ చేస్తున్నారని ప్రతి రాజకీయ నాయకుడు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవ చేయాలని బళ్ళా నరేంద్ర తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రైతులు నష్టపోకూడనే సదుద్దేశంతో తులసి సీడ్స్ పత్తి విత్తన సంస్థను స్థాపించి రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నారన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి, మంచి ఉద్యోగాలు సంపాదించుకుని తల్లిదండ్రుల అండగా నిలవాలని కోరారు. గుంటూరు సర్వజనాసుపత్రికి, మెడికల్ కళాశాల బస్సులకు పది కోట్ల రూపాయలు విరాళంగా ఇవ్వడం చాలా గొప్ప విషయమని ప్రభుని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముందుగా ట్రస్ట్ సభ్యులను రామచంద్ర ప్రభు పుష్పగుచ్ఛాలతో శాలువాలతో సత్కరించారు. తులసి రామచంద్ర ప్రభు , సతీమణి అరుణ చేసిన సేవలను కొనియాడుతూ సన్మానించారు .ఈ కార్యక్రమంలో కొందరు ట్రస్ట్ కు తమ విరాళాలను అందజేశారు. కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్ట్ నారదాసు శ్రీహరిరావు, పుర ప్రముఖులు తోట శంకరరావు, తిమ్మిశెట్టి నారాయణరావు, పసుపులేటి రమణయ్య, అంకిరెడ్డి సాంబశివరావు, నారదాసు కోటేశ్వరరావు, పుచ్చకాయల ఆనంద్, కనదం నరేంద్రనాథ్, దళావాయి సుబ్రహ్మణ్యం, మిరియాల శ్రీనివాస్,, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## 'అంబటి'పై దాడిని ఖండిస్తున్నాం: వైకాపా నేత డాక్టర్ 'గజ్జల'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడారు. తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని నాడు 2024 సెప్టెంబర్ 24న ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశాలు పెట్టి ప్రపంచంలోని వెంకటేశ్వర స్వామి వారి



భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారని వారికి వత్తాసు పలుకుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి దేవస్థానం మెట్లను కడిగారని పచ్చ మీడియాలో అబద్ధపు ప్రచారాన్ని పదేపదే చూపించి ప్రచారం చేసి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారన్నారని అన్నారు.

నేడు సుప్రీంకోర్టు సిబిఐ కమిటీతో విచారణ జరిపించి తిరుమల లడ్డు ప్రసాదంలో ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పినందున చంద్రబాబు గారు వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణ చెప్పకపోగా డైవర్షన్ పాలిటిక్స్ కి తెర లేపుతూ అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి పట్టణంలో ప్రతి గ్రామంలో బ్యానర్లు వేయిస్తూ అందులో మాజీ సీఎం ఫోటో ప్రచురించి తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారం చేయిస్తూ వారి అనుచరులతో గొడవలను రెచ్చగొడుతూ ప్రేరేపిస్తున్నారనీ పోలీసులు చూస్తూ ఉన్నారని ఆ బ్యానర్ లను తీసేయాల్సిన బాధ్యత పోలీసుది కాదా అని ప్రశినంచారు. ఇందువలన లా అండ్ ఆర్డర్ అదుపుతప్పుతోందని నిన్న మాజీమంత్రి అంబటి రాంబాబు పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు. మనం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్నామా అంటే క్వశ్చన్ మార్క్ గానే కనిపిస్తుందని మన రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగమే అమలవుతుందని దానికి ఉదాహరణ కాపు నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు గారిని మట్టు పెట్టేందుకు చంద్రబాబు నాయుడు అనుచరులు నిన్న చేసిన అరాచకమే ఒక ఉదాహరణ అని అన్నారు. పోలీసులు చూస్తూ ఉన్నారే తప్ప ఎలాంటి చర్య తీసుకోలేదని మాజీ మంత్రి ఇంటిని కార్లను ధ్వంసం చేస్తూ నిప్పు పెట్టారని అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. సత్తెనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన బ్యానర్లను వెంటనే తొలగించాలని సిఐకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ, మండల, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలు జారి నీటిలో పడి ఒకరి మృతి



పెదకూరపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: బలుసు పాడు గ్రామానికి చెందిన గంజి మాల బాబురావు ఆదివారం ఉదయం గేదెలకు మేత నిమిత్తం పొలానికి వెళ్లి నీటి కుంటలో జారిపడి మృతి చెందినట్లు వారి బంధువులు గంజి మాల విజయ్ బాబు తెలిపారు. మేతకు వెళ్లిన వ్యక్తి ఎంతవరకు రాకపోవడంతో అనుమానం వచ్చి పరిసర ప్రాంతాలు పరిశీలించామని పేర్కొన్నారు. పక్కనే ఉన్న నీటి కుంటలో కాలు జారిపడి మృతి చెంది నట్లు గుర్తించారు. విషయాన్ని పెదకూరపాడు పోలీసులకు సమ్మ వివరించారు. ఎస్సై గిరిబాబు కేసు నమోదు చేసి పీఎం నిమిత్తం అమరావతి మృతదేహాన్ని తరలించారు

## 'అంబటి' అనుచిత వ్యాఖ్యలపై పెదకూరపాడులో ఫిర్యాదు

పెదకూరపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సీఎం చంద్రబాబు ని బహిరంగంగా దుర్భాషలాడి అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై పెదకూరపాడులో ఫిర్యాదు నమోదయింది.మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో తమ నేతను




దుర్భాషలాడి అవమానపరిచారని అంబటి అనుచిత వ్యాఖ్యలు పై ఫిర్యాదు చేశారు. ఎస్సై గిరిబాబుకి తమ కంప్లైంట్ అందించారు. ఈ కార్యక్రమంలో మల్ల రమేష్,మద్దిరాల గంగాధర్ బెల్లంకొండ గోపాల్ రావు,వడ్లమూడి అప్పారావు,గల్లా శివ,మక్కెనసాగర్,జంగాల వరప్రసాదు,కల్పన పాల్గొన్నారు.

## 'దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలన్నదే లక్ష్యం'

పెదనందిపాడు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం. హిందూ సంస్కృతిని. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా మన నిరంతర కృషిని ఒకసారి మననం చేసుకుంటూ. భవిష్యత్ సాధన మార్గాన్ని దర్శిస్తూ. ఈ మహత్తర కార్యక్రమంలో హిందూ బంధువులందరికీ బాగస్వామి కావాలని విజ్ఞప్తి చేస్తూ.దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ హనుమత్ ఉపాసకులు అయోధ్య రామాలయం ప్రతిష్టాపన యంత్ర రూపకర్త శ్రీ శ్రీ శ్రీ అన్నదానం చిదంబర పేర్కొన్నారు. పెదనందిపాడు అశోక పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన పెదనందిపాడు ఖండ హిందూ సమ్మేళనం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి అశోక పాఠశాల ఎండి పోపూరి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. చిదంబర తన ప్రసంగం కొనసాగిస్తూ హిందువులంతా ఒకటేనని ధర్మ విలువలు గురించి మనం




ప్రచారం చేయలేకపోవడం వలన వెనకబడిపోయా మన్నారు. తులసి మొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి వ్యక్తి భగవద్గీత చదవాలన్నారు. యావత్ ప్రపంచానికి భగవద్గీత మార్గదర్శకమన్నారు. మధ్య మధ్యలో హిందూ మతాన్ని వ్యతిరేకించే వారిపై చురకలు వేస్తూ ప్రేక్షకులు చేత కర తాళ ధ్వనులు చేయించారు. ఆరోగ్యానికి ఒకే ముందు యోగా అన్నారు. గతంలో పాఠశాలల్లో విద్యార్థులు చదవకపోతే ఉపాధ్యాయులు వారిని చెవులు పట్టుకొని గుంజుళ్ళు తీయించే వారిని గుర్తు చేస్తూ ఈ గుంజుళ్ళు తీయడం కూడా ఆరోగ్యంమేఅన్నారు. హిందూ సమాజ స్థాపన చైతన్యపరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ హిందూ సమ్మేళనంలో




శ్రీ లక్ష్మీ గణపతి విద్యాపీఠం నిర్వాహకులు బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు జంధ్యాల రామలింగేశ్వర ప్రముఖ న్యాయవాది రాజకీయ విశ్లేషకులు చుండూరు సుందర రామ శర్మ. ఆర్ఎస్ఎస్ ఖండ సంఘ సాలక్ కొల్లా దశరథరావు. కాకానీ పృథ్వీరాజ్. కొమ్మమూరి శ్రీధర్ బాబు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు దాసరి శేషగిరిరావు. ముద్దన రాఘవయ్య. అరవపల్లి రామసుబ్బారావు లు పాల్గొని ప్రసంగిస్తూ. గడప లోపలే కులం గడప దాటితే హిందువులం. హిందువుగా జీవించు హిందువునని గర్వించు. అంటూ నినాదాలు చేశారు. కులాలు ప్రాంతాలు వృత్తులు పార్టీలు వేరైనా. మనమంతా హిందువులం అనే భావన కలిగి జీవించినప్పుడే మన దేశాన్ని ధర్మాన్ని ఆలయాలను ఆడబిడ్డలను మనం కాపాడుకోగలుగు తామన్నారు. పెదనందిపాడు లో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమం పూర్తి విజయవంతానికి సహకరించిన స్వయం సేవకులు. వెలగా గంగాధర్. వెల్లటూరి శ్రీహరిబాబు. మారిశెట్టి నాగేశ్వరావు. బిరుదు రాజు లక్ష్మణ రాజు. చేరెడ్డి నాగిరెడ్డి. తంగేళ్ల ఏడుకొండల రాజు. అశోక పాఠశాల స్కౌట్ విద్యార్థులకు. హిందూ సమ్మేళనం నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## 'పేదలకు అండగా కూటమి ప్రభుత్వం'



చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణం సంజీవనగర్ కు చెందిన మేడబలిమి జాష్వాయ్ అనే చిన్నారికి క్యాన్సర్ వైద్య నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి 5లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి ను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు అందచేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం రోగుల్ని పట్టించుకోకుండా, దిలీళినీ ని నిలిపేసి పేద ప్రజల మరణానికి కారణం అయ్యింది, కానీ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఆలా జరగకూడదు అని నిధుల్ని ప్రజలకు అందిస్తూ, వైద్యం చేయించుకోలేని వారికి ముందుగా లివిది ఇచ్చి వారి వైద్యానికి సహాయం చేసి కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుంటున్నది అని మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు..

## అరుణాచల క్షేత్రంలో గిరి ప్రదక్షిణకు భక్తుల పయనం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం గణపవరం గ్రామ వాస్తవ్యులు గణపవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణ కార్యనిర్వాహకులు మండలనేని వెంకటేశ్వర్లు స్వామి ఆధ్వర్యంలో మాఘపౌర్ణమి సందర్భంగా 25వ అరుణాచల గిరి ప్రదక్షణకు స్వామివారి భక్తులు నాలుగు బస్సులలో సుమారు 200 మంది భక్తులు సిద్ధమయ్యారు. ఈ శుభ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి



రాజశేఖర్ , జనసేన పార్టీ యువ నాయకులు మండలి చరణ్ తేజ , గణపవరం గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయంలో వారి ప్రయాణం సుఖవంతం, శుభప్రదం కావాలని ఆ మహాశివుని దర్శించుకుని క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అరుణాచలేశ్వర స్వామి కృప అందరికీ చేకూరాలని ఆకాంక్షిస్తూ భక్తులను గిరి ప్రదక్షణకు సాగనంపారు. ఈ దైవకార్యక్రమంలో గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు , నాగభూషణం తదితర భక్తులు పాల్గొన్నారు.

## మస్తాన్‌వలి మృతికి 'మర్రి' ఘననివాళి

చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: నాదెండ్ల మండలం గణపవరం గ్రామ వాస్తవ్యులు, పోతురాజు క్యాటరర్స్ వంట మాస్టర్స్ షేక్ సైదావలి,ఆలా సైదులు , బాలా సైదులు తండ్రి మస్తాన్ వలి కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్ ,సోమేపల్లి వెంకటసుబ్బయ్య వారి స్వగృహానికి చేరుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని మరియు



సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారివెంట బడే రామారావు,,గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు,కాట్రు శ్రీనివాసరావు ,బడే పోతురాజు ,బడే రమేష్ ,నాగయ్య , సుబ్రహ్మణ్యం, నాగభూషణం తదితరులున్నారు.

## గణతంత్ర పురస్కారం అందుకున్న బాణావత్ భవానీశంకర్ నాయక్‌కు సత్కారం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో జూనియర్ లైన్ మెన్ పనిచేస్తున్నటువంటి బాణావతు భవాని శంకర్ నాయక్ కు గణతంత్ర దినోత్సవం రోజున పల్నాడు జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఈ ఎం.శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. సుగాలి కాలనీ గ్రంథాలయం నందు భవాని శంకర్ ను సన్మాన కార్యక్రమం ఆదివారం గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఉపాధ్యాయులు, సుగాలి పెద్దలు మాట్లాడుతూ చిన్న వయస్సులో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల సుగాలి కాలనీకి మంచి పేరు వచ్చిందని, మునుముందు మరెన్నో మంచి కార్యక్రమాలు చేసి ఉన్నత పదవులు అతిరోహించి,



ఇలాంటి అవార్డులు మరింత తీసుకోవాలని ఆకాంక్షించారు. సమస్యల పైన సుగాలిలంతా సంఘటితం కావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కలిసికట్టుగా ఉంటేనే ఏ సమస్యలైనా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆ తదుపరి భవాని శంకర్ ను ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా అతని సతీమణి లక్ష్మీబాయిని, తల్లిదండ్రులు బి.చాంప్ల నాయక్ , మత్రిభాయి కు సుగాలి పెద్దల చేత సన్మానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి, శ్రీను నాయక్,బి.హనుమ నాయక్,బి.నాగులు నాయక్, బి.అంజిబాబు నాయక్ డి.బాలు నాయక్,కే.సోమల నాయక్ , ఎం.లక్ష్మానాయక్ బి.చిన్న రాములు నాయక్ బి.సతీష్ నాయక్,బి.శివ నాయక్,ఎన్.బాలాజీ నాయక్ బి.రాంబాబు నాయక్,ఆర్.మోహన్ నాయక్.తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండ రామాలయం, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల వార్షికోత్సవం

పెదనందిపాడు, ఫిబ్రవరి 1 ,ప్రభాతవార్త: నాగులపాడు లోని శ్రీ శృంగేరి శారదా పీఠ పాలిత శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయముల సముదాయములోని. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మొదటి వార్షికోత్సవం సందర్భంగా శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు. నాగవల్లి దళార్చన (తమలపాకుల పూజ) తదితర కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కంచి బోట్ల శ్రీనివాస శర్మ .పాటిబళ్ళ త్రినాధ శర్మలచే అత్యంత వైభవంగా నిర్వహించారు. నాగరాజ భజన బృందం వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా



పారాయణం శ్రావణానందంగా నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయం నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఆలయ అర్చకులు వేప వెంకట శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు పంచామృతాభిషేకాలు. ఇత్యాది కార్యక్రమాలు కన్నుల పండగగా నిర్వహించారు. ఆలయాల పాలకమండలి వారు అన్ని దేవాలయాలను సందర్శించిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## 'అంబటి' వ్యాఖ్యలపై భగ్గుమన్న నియోజకవర్గ 'కూటమి' నేతలు

### -తాలూకా సెంటర్‌లో గడ్డిబొమ్మ దహనం



సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సిఎం నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తూ సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి నాయకులు ఆదివారం పట్టణంలో 'అంబటి' గడ్డిబొమ్మను దహనం చేసిన నిరసన తెలిపారు. తాలూకా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, 'కూటమి' నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 'అంబటి' వ్యాఖ్యలపై టిడిపి నేత ఖండన



సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: సిఎం చంద్రబాబుపై వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్, కోడెల చౌక్ వద్ద ఆయన గడ్డిబొమ్మను దహనం చేశారు.

సిఎం చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని, అంబటికి గుణపాఠం చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. ఆయన వ్యాఖ్యలు ఎంత తీవ్రమైనవో, టిడిపి కార్యకర్తలు మనోభావాలను ఎంత దెబ్బతీశాయో తెలుసుకొని మరొక్కసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అంటూ టిడిపి నాయకుడు సయ్యద్ పెద కరిముల్లా పేర్కొన్నారు.

## అంబటి అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ నిరసన

### -నందిగామ అడ్డరోడ్డు వద్ద ఆందోళన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: వైకాపామాజీమంత్రి అంబటి రాంబాబు సిఎం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం అంబటి దిష్టిబొమ్మను టీడీపీనేతలు దహనం చేశారు. .అంబటి దిష్టిబొమ్మ ను కాళ్లతో కొట్టి పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు..'అంబటి డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి తవిటి భవన్నరాయణ మాట్లాడుతూ..నిన్నటి నుంచి సోషల్ మీడియాలో కాపు నాయుడు కి అన్యాయం జరిగిందని ట్రోల్ చేయటం హాస్యాస్పదంగా ఉందని, దయచేసి కాపులు గమనించుకోవాలని అన్నారు.రాంబాబు అనే వ్యక్తి కాపు కులంలో పుట్టినందుకు కాపులు సిగ్గుపడాలని అటువంటి వ్యక్తికి కాపులు ఎవరు వత్తాసు పలుకరని అన్నారు.కేవలం కులాల మధ్య చిచ్చు పెట్టేందుకే కుల రాజకీయాలు అంబటి రాంబాబు చేస్తున్నారని 'కూటమి' నేతలు దుయ్యబట్టారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని ఖండించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: వైకాపా మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంపై జరిగిన దాడిని పల్నాడు వైకాపా మహిళా నేతలు ఖండించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి నీచమైన సంఘటనలు ఘోరాలను మనం చూస్తున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు, మాజీమంత్రి విడదల రజిని, తాజాగా మాజీ మంత్రి రాంబాబుపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అంబటి అరెస్టు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. అదేవిధంగా సత్తెనపల్లికి చెందిన



టిడిపి మహిళ నాయకురాలు ప్రస్తుత గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుద్దేశించి అంబటి అన్న మాటలు అక్కడ జరుగుతున్న సంఘటన సమయంలో ఉద్రేకపూర్వకంగా వచ్చినవని, అలా మాట్లాడ కూడదని తన మాటలనే వెనక్కి తీసుకుంటున్నానని మీడియా సమావేశంలో రాంబాబు చెప్పినా, కూడా ఆయన్ని అరెస్టు చేయటం ప్రజాస్వామ్యంలో దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. 2029 లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని సత్తెనపల్లి లో గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలియజేశారు.నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొనతం స్వాతి మాట్లాడుతూ మాజీ మంత్రి రెండుసార్లు ఎమ్మెల్యే గా చేసిన రాంబాబుపై దాడిని ఖండిస్తున్నామని అన్నారు. ఆ దాడిలో సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన మహిళ నాయకురాలు గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి రాంబాబు గారిని లకారంతో సంబోధించి దాడులకు దిగారని అది ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. పదవి రెండు సంవత్సరాల మాత్రమే ఉంటుందని ఫ్రెండ్లీ పాలిటిక్స్ చేయాలి తప్ప ఇలా కర్రలతో రాడ్లతో దాడులు చేయడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి,పట్టణ మహిళా అధ్యక్షురాలు, 12వ వార్డు కౌన్సిలర్ లోకా కళ్యాణి ,సీనియర్ నాయకులు భవనం శివమ్మ , బండారు కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆదేశాల మేరకు సత్తెనపల్లిలో రౌడీషీటర్లకు సిఐ కౌన్సెలింగ్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరావు ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. నేరాలకు దూరంగా ఉండి, సమాజంలో శాంతియుత జీవనం గడపాలని అన్నారు.



చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలని సూచనలు చేశారు. నేర జీవితం భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. చట్టబద్ధమైన మార్గంలో జీవనం సాగిస్తూ మార్పు కోసం ముందుకు రావాలని పల్నాడు పోలీసులు ఈ కౌన్సెలింగ్ ద్వారా స్పష్టమైన సందేశం ఇచ్చారు

## 'తుమ్మల' నియామకం పట్ల 'గజ్జెల'కు మేదర సంఘం నేతల అభినందన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: రాష్ట్ర వైకాపా మేదర సంఘం అధ్యక్షుని గా తుమ్మల వెంకటేశ్వరరావు ను నియమించిన సందర్భంగా ఈ రోజు సత్తెనపల్లి పట్టణ మేదర సంఘం



నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి గజ్జెల సుధీర్ భార్గవ్ రెడ్డిను కలిసి కృతజ్ఞతలు తెలియచేసి గజమాల, శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మేదర సంఘం అధ్యక్షుడు తుమ్మల శ్యామకుమార్, తుమ్మల సుధాకర్, తుమ్మల ప్రేమ్ కుమార్, తుమ్మల శ్రీపతి,సూదేపల్లి తరుణ్, నాగినేని పాపారావు పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్‌ను ప్రజలు గమనిస్తున్నారు: ఎమ్మెల్యే 'జూలకంటి'

**మాచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ జగన్‌రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కేసీపీ అతిథిగృహంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబటి రాంబాబుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి, టాపిక్ డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ పాల్పడుతుందని విమర్శించారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి, పోలవరం, లక్షల కోట్లతో రాష్ట్రంలో పరుగులు పెడుతున్న మౌలిక, మానవ వనరుల అభివృద్ధిని చూసి వైసీపీకి వెన్నులో వణుకు పుట్టిందని విమర్శించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాల్సిన జగన్‌రెడ్డి, పాదయాత్రతో



మరో మోసానికి తెరతీస్తున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలతో టీడీపీ శ్రేణుల ఆవేశం కట్టలు తెంచుకుందని, శాంతి భద్రతలు పరిరక్షించాలంటే ఆయనను కఠినంగా శిక్షించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా వైసీపీ మూకలు చేస్తున్న విష ప్రచారంపై హోంశాఖ మంత్రి కఠిన చర్యలు తీసుకొని, రోడ్డుపై నడిపించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కాపులు అంటే వ్యసనపరులని, వ్యభిచారులు, జూదరులు అని వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు కాపు నేత ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. కల్తీ లడ్డుతో కోట్లాది మంది భక్తుల ఆరోగ్యంతో, నకిలీ మద్యంతో లక్షలాది మంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిని తరిమేసి, చెల్లిని నడిరోడ్డుపై నిలబెట్టిన నీచుడికి ప్రజలపై ప్రేమ ఎలా ఉంటుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 11 సీట్లు ఇచ్చినా జగన్‌రెడ్డికి సిగ్గు రాలేదని, రాష్ట్రంలో నీచ రాజకీయాలకు తెరతీసి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీషిర్డీసాయి సత్యసాయి మందిర వార్షికోత్సవం

**కారంపూడి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని ఆర్యవైశ్య వీధిలో ఉన్న శ్రీషిరిడిసాయి సత్యసాయి మందిరం 20వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుండే మందిరంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దంపతులు పంచామృత అభిషేక



కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత మూడు రోజుల నుంచి భక్తులు పూజలు చేశారు. విద్యార్థులకు రాష్ట్ర జిల్లా గ్రామస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. షిరిడిసాయి సత్యసాయిల విగ్రహాలను పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు వెచ్చా వరలక్ష్మణరావు, తుమ్మేపల్లి నాగేశ్వరరావు, గణితి అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'పిన్నెల్లి' సోదరులకు బెయిల్ మంజూరు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు

**కారంపూడి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** పిన్నెలిన్ల సోదరులకు బెయిల్ మంజూరు కావాలంటూ కారంపూడి మండలం మిరియాల సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపి నేటికి 53 రోజులయిందన్నారు. త్వరగా బెయిల్ రావాలని దేవుడిని ప్రార్థిస్తూ రెవరెండ్ మనీష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో



మిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ అలవాల వెంకటరెడ్డి, మేకల అమరయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కందుకూరి సాగర్, వైసీపీ నాయకులు మామిడి నాగార్జున, పాల్వాయి యోహాను, కందుకూరి సువర్ణ, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా బీసీవై కన్వీనర్‌గా గుండాల సైదులు



**మాచర్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) పల్నాడు జిల్లా కన్వీనరుగా మాచర్లకు చెందిన గుండా సైదులు నియమితులైనట్లు బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ జిల్లా కన్వీనరుగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పల్నాడు జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జిల్లాలోని ప్రజా సమస్యలపై ముఖ్యంగా మిర్చి రైతులు, కౌలు రైతుల సమస్యలపై పోరాడుతూ, పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తానని పేర్కొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి

యడ్లపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని 16వ జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చెన్నై నుంచి విజయవాడ వైపు వెళ్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ ( టిఎన్ 52 హెచ్ 9681) డ్రైవర్ అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ రహదారి డివైడర్‌లో మొక్కలకు నీరు పోస్తున్న వాటర్



ట్యాంకర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లారీలో ప్రయాణిస్తున్న నాగమ్మ అనే మహిళా కూలీ తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. ప్రమాద ప్రభావంతో లారీ కేబిన్ తీవ్రంగా దెబ్బతిని, వాహనం రహదారి పక్కన పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ కేబిన్‌లో చిక్కుకుపోయాడు. సమాచారం అందిన వెంటనే సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని, స్థానికుల సహకారంతో డ్రైవర్‌ను రక్షించి ఆసుపత్రికి తరలించటం జరిగిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

## పచ్చదనంతో ఓలలాడుతున్న కొండవీడు
## పర్యాటకులను అకర్షిస్తున్న వైనం

యడ్లపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : ఎటుచూసినా భారీ ఎత్తైన కొండలు..చుట్టూ పచ్చదనం తివాచి పరచినట్లుగా చుట్టూ పచ్చని వృక్షసముదాయం..అంతే లోతైన లోయప్రాంతం..కొండపై భాగంలో విశాలమైన చెరువులు..మైదాన ప్రాంతము..వీటన్ని సమీపంలో పచ్చని వివిధరకాల పంటపొలాలు..పూలతోటలు పర్యాటకులను అనందపరుస్తున్నాయి. ఇవన్నీ ఒకఅప్పటి రాయలు ఏలిన కొండవీడు ప్రాంతము సోయగాలు, అరకును తలపిస్తున్న ట్లుగా చల్లటి వాతావరణం కొండవీడు ప్రాంతానికి సొంతం. ద్వాపర యుగంలో కుండినాపురం అని పిలిచేవారు. ఈ



ప్రాంతము అంటేనే చారిత్రాత్మక ప్రాంతముగా గుర్తింపు పొందింది. దీనికి తగినట్లుగా కొండపై భాగం చారిత్ర కట్టడాలతో అద్భుత శిల్ప సౌందర్యంతో అలరారుతుంది. ఎటుచూసినా ఎతైన కొండలు, నడుమ అందమైన లోయప్రాంతము, వీటి మధ్యలో విశాల మైన మైదానంలో త్రాగునీటి చెరువులు, అలయాలు, అద్భుత శిల్పసౌందర్యాలు కలగలిపి కొండవీటి కోట అందరిని అవ్వానిస్తుంది. అహలాదకర వాతావరణం కనువిందుచేస్తుంది. గుంటూరు నుండి ఫిరంగిపురం మీదగా 20కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతమును పర్యాటకులు నిత్యం సందర్శిస్తున్నారు. నిత్యం ఇటువైపుగానే పర్యాటకులు కొండపైభాగానికి రాకపోకలు సాగిస్తున్నారు. ఇది శెలవుదినాలలో వీరితాకిడి అధికంగా ఉంది. నాటి కొండవీడు రెడ్డిరాజులు ఏర్పాటుచేసిన పురాతన దేవాలయాలు ఈ ప్రాంతములో అధికంగా ఉన్నాయని. ఇవికూడా పర్యాటకులను అకర్షించుతున్నాయి.

## గ్రూప్-2 (మెయిన్స్)లో విజేతకు అభినందన

నకరికల్లు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త::ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ ఫలితాలలో కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన వల్లెపు వెంకటలక్ష్మి విజయం సాధించారు. వారు జిఏడీలో ఏఎస్ఓ గా నియమితులైన సందర్భంగా జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, టీడీపీ జిల్లా కోశాధికారి తిరుమలకొండ నరసింహారావు ఆదివారం అభినందించారు.వెంకటలక్ష్మి తో పాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత కష్టపడి మంచి భవిష్యత్తు సాధించాలని నరసింహారావు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో కొమర లక్ష్మయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మహంకాళి నాగేశ్వరరావు,అంకమ్మ,నరసింహారావు,కొండలు శ్రీనివాసరావు,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## విద్యార్థికి రూ. 29వేల ఆర్థిక సాయం



నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : : నరసరావుపేటకు చెందిన బొల్లు రాజేశ్వరి కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీరాంపురంకు చెందిన బి.టెక్ విద్యార్థి దొడ్లేటి లలిత్ సాయిదత్తకి (ఆర్విఆర్ జేసీ కళాశాలలో 3వ సంవత్సరం) రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ప్రతిభ ఉన్న పేద విద్యార్థులు పై చదువులు చదివేందుకు తమ ట్రస్టు సహాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని వారి పేర్కొన్నారు.కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బివి. కృష్ణారావు, నేనే జింగి ట్రస్ట్ బొల్లు వెంకటేశ్వర్లు, సభ్యులు బొల్లు రాజేంద్రప్రసాద్, బివిఎఎల్. వరప్రసాద్, మర్లపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మునిసిపల్, మండల కేంద్రాల్లో అర్జీల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ జరుగుతుంది. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అర్జీదారులు తమ సమస్య గురించి ఖచ్చితమైన మరియు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.ప్రజలు తమ సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అర్జీని సమర్పించాలి. గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని సూచించారు. అర్జీలో పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అర్జీ చేసిన వారు తమ ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం కింది సౌకర్యాలను కల్పించిందని కలెక్టర్ వివరించారు. సమస్య పరిష్కారమైన తర్వాత అర్జీదారుని ఫోన్ నంబర్‌కు ఎస్.ఎం.ఎస్ ద్వారా మెసేజ్ వస్తుంది.



ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ ద్వారా పంపడంతో పాటు, రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఇంటి చిరునామాకు కూడా పంపిస్తారు. అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సంప్రదించ వచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునని అన్నారు. అంతేకాకుండా మీకోసం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతి పత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీలు అందుబాటులో ఉంటారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.రైతులు మరియు ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా విజ్ఞప్తి చేశారు.

## కోటప్పకొండ తిరుణాళ్లను అన్ని ఏర్పాట్లు: ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'



నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: : కోటప్పకొండ తిరుణాళ్లను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే అరవింద్ బాబు ఆధ్వర్యంలో కోటప్పకొండపైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ చుట్టుపక్కల ప్రాంతాలలో కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి చీపురు పట్టి గూర్చి శుభ్రం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ గత సంవత్సరం కోటప్పకొండ తిరుణాళ్లకు సుమారు 25వేల లక్షల మంది భక్తులు తగిలి వచ్చారని, ఈ సంవత్సరం భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని తిరుణాళ్లను విజయవంతం చేస్తామన్నారు. ఈ సంవత్సరం వీఐపీ టోకెన్లను తొలగించి, వాటి స్థానంలో 500 రూపాయల టికెట్ ను ఏర్పాటు చేశామన్నారు. తద్వారా ఆలయ ఆదాయం పెరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అవసరమైన అన్ని వసతులను సమకూర్చేందుకు ఆలయ అధికారులకు ఆదేశించామన్నారు. తిరునాళ్ల సమయంలో భక్తులకు ట్రాఫిక్ సమస్య కలుగకుండా చూసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. ఈనెల నాలుగవ తేదీన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరుగనుందని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : స్థానిక రెడ్ క్రాస్ హాల్ లో శనివారం రాత్రి బీసి, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై, మాట్లాడుతూ, సమాజంలో అసమానతలను తగ్గించాలని, ఉద్యోగస్తులు నిజాయితీ నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు సహాయం చేస్తానని అన్నారు. బీసీ



భవన్ కోసం త్వరలోనే శంకుస్థాపన చేస్తానని చెప్పారు. ఆర్డిఓ మధులత మాట్లాడుతూ మహిళల విద్యకోసం జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఎంతో పోరాటం చేశారని వారి జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ముందుగా వారు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్డిఓ మధులత, సత్తెనపల్లి డిప్యూటీ డిఇఓ వి. ఏసుబాబు, నరసరావుపేట రూరల్ ఎస్సై చల్లా కిషోర్, డాక్టర్ రాంప్రసాద్ లను ఎమ్మెల్యే అరవింద్ బాబు ఘనంగా సత్కరించారు. సంఘ నాయకులు ఏఏ. మధు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాయల్ బాబు, ప్రధాన కార్యదర్శి వి. వెంకట్రావు, షేక్. మోలాబి, రాష్ట్ర బీసీ నాయకులు పాల్గొన్న బడుగున్నల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ పోటీల్లో సత్తాచాటిన 'కృష్ణవేణి' విద్యార్థులు



నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ::ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రాస్ కంట్రీ పోటీలలో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థినీల జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. జనవరి 30, 31 తేదీలలో ఖాజీపాలెంలోని కేవీఆర్, కేవీఆర్ ఎంకెఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏఎన్యూ అంతర్ కళాశాలల పురుషులు, మహిళల క్రాస్ కంట్రీ పోటీలలో పోటీలలో పురుషుల విభాగంలో తమ కళాశాల జట్టు తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ఏఎన్యూ జట్టుకు కళాశాల విద్యార్థిని ఎం. శిరీష ఎంపికవ్వగా, ఎం. చౌడేశ్వరి, ఎం. హేమలత స్టాండ్‌బైగా ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆదిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని, కోచ్ మహమ్మద్, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

## జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం అధ్యక్షునిగా బ్రహ్మయ్య

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త::స్థానిక వ్యవసాయాధికారి వారి కార్యాలయంలో ఆదివారం పల్నాడు జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. నాగేశ్వర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర అధ్యక్షులు తోటపల్లి శ్రీనివాసరావు, పర్యవేక్షకునిగా షేక్. సుభాని హాజరయ్యారు. వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ



కలిసి ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునిగా కుంభ బ్రహ్మయ్య, జిల్లా కార్యదర్శిగా ఎం. సునీత, జిల్లా కోశాధికారిగా మల్లికార్జున్, జిల్లా సహాధ్యక్షులుగా షేక్. ఆరిఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిలుకుదుటి శేషుబాబు, జిల్లా ఉపాధ్యక్షులుగా గోపిరెడ్డి, అభిశేక్ వర్మ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## చిన్నారులకు ఆరోగ్యంపై అవగాహన



రొంపిచర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :: కోటప్పకొండ లో శనివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా చిన్నారుల కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోటప్పకొండ లోని కాకతీయ విద్యా ట్రస్టు ప్రాంగణంలో సుమారు 125 మంది బాలికల కు పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన పిల్లలకు కల్పించారు. హిమబిందు హాస్పిటల్ డాక్టర్ రాధిప్రియ చెరుకూరి పాల్గొన్నారు. మానవతా అధ్యక్షులు మాకినేని హరిబాబు, చైర్మన్ యం. శేషగిరి రావు, కోయ రామారావు , నల్లూరి రామారావు, అప్పారావు,శ్రీనివాస రావు వి. సాంబశివ రావు,వెంకయ్యచౌదరి, జగన్నాథం, కనుమూరి రాజ్యలక్ష్మి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నేత చిన్నపరెడ్డి మృతి



నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :సిపిఎం సీనియర్ నాయకులు నరసరావుపేట మండలం పాలపాడు గ్రామానికి చెందిన గాదె చిన్నపరెడ్డి(62) ఆదివారం ఉదయం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం తీవ్ర అస్వస్థకు గురి కాగా కుటుంబ సభ్యులు ఆయన్ను నరసరావుపేట లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. చిన్నపరెడ్డి విద్యార్థి దశలోనే ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితులై మొదటగా ప్రజా నాట్యమండలి కళాకారునిగా అనేక ఉద్యమ కళలు ఆవిష్కరించారు. భూ బాగోతం నృత్య రూపకంలో కరణం పాత్ర పోషించి నాటి చూపరులకు ఇప్పటికీ కళ గుర్తిండి పోయేలా నటించారు.తర్వాత ఎస్.ఎఫ్.ఐ లో చురుగ్గా వ్యవహరించి అనేక మందిలో సామాజిక, ఉద్యమ స్ఫూర్తిని నింపారు.ఎంఏ పూర్తి చేసిన ఆయన ఆ రోజుల్లో ప్రభుత్వం ఉద్యోగం సాధించే అవకాశం ఉన్నప్పటికీ మార్క్సిస్ట్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై సామాజిక స్పృహతో సిపిఎం సభ్యునిగా ప్రజా ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. సిపిఎం తో పాటు అనుబంధ సంఘాలు ఎస్ఎఫ్ఐ, యువజన సంఘం, ప్రజా నాట్య మండలి, రైతు, మహిళా సంఘం, సిఐటియు, మున్సిపల్ రంగం, వ్యవసాయ కార్మిక సంఘం, ఇలా పార్టీ అనుబంధ అన్ని ప్రజా సంఘాలలో అంకిత భావంతో పని చేశారు. సీనియర్ నాయకులుగద్దెచలమయ్య,సిపిఎం గుంటూరు పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయకుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రాధాకృష్ణ ఎస్ ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు , జి.మల్లీశ్వరి, జి.పిచ్చారావు, పెద్దిరాజు, టి. శ్రీనివాసరావు, కార్యదర్శులు సిలార్ మసూద్, రబ్బాని, పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ఆయనతో కలిసి పని చేసిన సహచర జర్నలిస్ట్ లు, ప్రజాశక్తి సిబ్బంది తదితరులు నివాళులర్పించారు. నాయకులు, పలువురు మహిళా నాయకులు తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు. చిన్నపరెడ్డి భార్య లక్ష్మీ ్మ, కుమార్తె గౌతమి, కుమారుడు శ్రీకాంత్ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 'కూటమి' పాలనలో రావణకాష్టంగా మారిన రాష్ట్రం

### డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: : కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రావణకాష్టంగా మారిందని, ఇక్కడ ఆటవిక రాజ్యం కొనసాగుతుందని వైసీపీ పల్నాడుజిల్లా అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. స్థానిక గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. లడ్డు ప్రసాదం వ్యవహారంలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమం చేసుకొని వస్తుంటే అంబటి



రాంబాబు కారుపై సుమారు 2000 మంది తెలుగుదేశం కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేయడం, అంబటి ఇంటిని ధ్వంసం చేయడం, వైసీపీ కార్యకర్తలను సైతం దాడులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పోలీసులు అక్కడే ఉండి ప్రేక్షకు పాత్ర వహించారని, కనీసం దాడులను ఆపడానికి కూడా ప్రయత్నించలేదని ఆరోపించారు. అంబటి రాంబాబుపై జరిగిన ఈ దాడి పూర్తిగా పోలీసు వ్యవస్థ వైఫల్యం అని, వినుకొండ, చిలకలూరిపేట ప్రాంతాల్లో కూడా బొల్లా బ్రహ్మానాయుడు, విడదల రజనీపై ఇటువంటి దాడులు జరిగాయని తెలిపారు. లడ్డు వివాదంపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అంబటి రాంబాబు చింపివేస్తారనే అనుమానంతోనే ఈ దాడికి పాల్పడ్డారని చెప్పారు. అంబటి రాంబాబుకి, వారి కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని వారికి తక్షణమే ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని కోరుతూ ఆయన భార్య కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారన్నారు. అంబటికి ఏదైనా జరిగితే తెలుగుదేశం పార్టీ మరియు లోకేష్ బాధ్యత వహించాలని హెచ్చరించారు

## బొందిలి సంఘం పాలకవర్గ సమావేశం

నకరికల్లు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:: స్థానిక విజయకుమార్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బొందిలి సంఘం పాలకవర్గం సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు హాజరయ్యారు. కుల సంఘియులు అందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు.అదే విధంగా సభ్యులు అందరూ ప్రభుత్వానికి అండగా ఉండాలని సూచించారు.మాహారాణా ప్రతాప్ సింగ్ జయంతి అధికార పురకం గాజరపాలి అని రాష్ట్ర పాలకవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఆంధ్రప్రదేశ్ బొందిలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్





కార్పొరేషన్ చైర్మన్ డి విక్రం సింగ్,, తమిళనాడు రాష్ట్ర బొందిలి సంఘం అధ్యక్షులు బి. జై సింగ్, రాష్ట్ర అధ్యక్షులు నెల్లూరి కృష్ణ సింగ్ , ప్రధాన కార్యదర్శి మీటాయి మోహన్ సింగ్ , కోశాధికారి గులాబీ సునితా సింగ్ , సలహా దారు రాజారామ్ శ్రీనివాస్ సింగ్ ,బొందిలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎస్. కిషోర్ సింగ్, బొందిలి సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.నరసరావుపేట బొందిలి సంఘం క్యాలెండర్ను నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు యన్ సి భాను సింగ్ అధ్యక్షులు బొందిలి శ్రీనివాస్ సింగ్ కార్యదర్శి బొందిలి కృష్ణ సింగ్, ఉప అధ్యక్షులు బొందిలి సితారామ సింగ్, బాలుద్ర రాజేంద్ర సింగ్, గౌరవ అధ్యక్షులు క్షత్రి శివ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి నిధుల కేటాయింపు పట్ల 'నాగోతు' హర్షం



నరసరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 202627 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో అమరావతి నిర్మాణానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వస్తుల కల్పనకు నిధుల కేటాయింపుపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు.ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 1128.91 కోట్లు (ఏడిబి) నిధులు కేటాయింపుతో రాజధాని అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పట్టణ అభివృద్ధికి రూ. 800 కోట్లు, గ్రామీణ రోడ్లకు 500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లు నిధుల కేటాయింపు సంతోషకరమన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి ఆంధ్రుల కళ అని, రాజధాని నిర్మాణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని అన్నారు.

బాపట్ల జిల్లా వార్త



## నెల నెల ఇద్దరు కార్మికులకు సహాయం



**కర్లపాలెం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త:** ప్రతి నెల ఇద్దరు కార్మికులకు బియ్యం కూరగాయలు సరుకులు అందిస్తామని కార్మిక సంక్షేమ నిధి అధ్యక్షులు శనగల కోటిరెడ్డి తెలిపారు. ఆదివారం గమిషన్ మిల్లు వద్ద భవన నిర్మాణ కార్మికులు పిట్టు శివమ్మమరియు ఎంవి రాజుపాలెం కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ కాలేశా కు 10 కేజీల బియ్యం సరుకులు మరియు కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను అందుకోవడమే ధ్యేయంగా పనిచేస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో షేక్ సమద్, మరిపోలు గోపిరెడ్డి, షేక్ కరీముల్లా, నాగిరెడ్డి, నాగేశ్వర రావు, సింహాద్రి, శీను పాల్గొన్నారు

## శ్రీ పార్వతి అమ్మవారికి వెండి హస్తాలు బహుకరణ



**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):** భట్టిప్రోలులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కొలువుదీరిన శ్రీ పార్వతీ అమ్మవారి జన్మదినం సందర్భంగా వెండి హస్తాలను తూనుగుంట్ల రమేష్,నాగ సుధారాణిల కుమార్తె కీర్తన,అల్లుడు వెలుగూరి శరత్చంద్ర కుమార్‌లు బహుకరించారు. రూ. 94 వేల విలువ కలిగిన 251 గ్రాముల వెండితో తయారు చేయించిన రెండు హస్తాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా, భక్తులు పాల్గొన్నారు.

## విద్య వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధం

**బాపట్ల,ఫిబ్రవరి01,ప్రభాతవార్త:** విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధం అని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. బాపట్ల సూర్యలంక రోడ్డులోని ప్రొడిజీ విద్యాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో శనివారం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధం అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నైతిక విలువలు, క్రమశిక్షణ, సృజనాత్మక ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రొడిజీ విద్యాలయం తక్కువ కాలంలోనే నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు పనిచేయడం వల్ల భవిష్యత్తులో ఉత్తమ పౌరులు తయారవుతారన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. ప్రొడిజీ విద్యాలయం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రొడిజీ విద్యాలయం విద్యార్థులు చేసిన 1947 నుండి 2047 వరకు గల శతాబ్దం లో భారత దేశం చవిచూసిన సమస్యలు పురోగతి బ్యాంకుల జాతీయకరణ కార్గిల్ యుద్ధం వీరుల పేరాల పోరాటం కరోనా మహమ్మారి పరిస్థితులు మిషన్ మంగళ్యాన్ తదితర విషయాలను సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పలురంగాలు లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తామ్ర పత్రం పతకాలు జ్ఞాపికలను అందచేసారు. కలెక్టర్ కు ప్రొడిజీ యాజమాన్యం ఎమ్ శ్రీనివాస రావు. సూర్య కుమారి. సి హెచ్ పార్థసారథి. పి ఉదయ చంద్ర రావు. ప్రిన్సిపాల్ బ్రజేష్ కానూన్ గో జ్ఞాపికను అందచేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ వొ విజయమ్మ,పిడి రాధా మాధవి,విద్యాసంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టైప్ పరీక్షలకు 43 మంది విద్యార్థులు హాజరు

**రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం జరిగిన లోయర్ గ్రేడ్,హయ్యర్ గ్రేడ్,ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ టైప్‌రైటింగ్ పరీక్షలు జరిగాయి. 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి



ఉండగా ఇంగ్లీషు లోయర్ గ్రేడ్ పరీక్షకు 24 మంది,ఇంగ్లీషు హయ్యర్ గ్రేడ్ పరీక్షకు 14 మంది,జూనియర్ గ్రేడ్ పరీక్షకు నలుగురు,తెలుగు హయ్యర్ గ్రేడ్ పరీక్షకు ఒక విద్యార్థి హాజరయ్యారు. పరీక్షలను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, టైప్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విద్యార్థులు లాప్‌టాప్, ట్యాబులు, కంప్యూటర్లు వాడుతున్నారని టైప్ పరీక్షల వలన కంప్యూటర్‌పై వేగవంతంగా టైప్ చేయగలరని చెప్పారు.

## భద్రావతీ సమేత భావనారుషి కళ్యాణం

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** అద్దేపల్లి,భట్టిప్రోలు పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి కళ్యాణం జరిగింది. ప్రత్యేక పూజలు జరిగాయి. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొన్నిపాటి



శ్రీనివాస్, శివ నాగలక్ష్మి, కె.లోకానంద్, కె.ఆంజనేయులు, కె.లీలామహేశ్వరరావు, హేమకుమార్, నాగరాజు, శ్రీనివాసరావు, చంద్రశేఖరరావు, సత్యనారాయణ, భాస్కరరావు, వి.వీరాంజనేయులు, జె.కేధార్, కె.పార్థసారధి, కె.వి.మోహనరావు, పద్మశాలీ సంఘం సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో శోభాయాత్ర

**భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మాఘ పౌర్ణమి సందర్భంగా భట్టి ప్రోలులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీ పార్వతీ అమ్మవారికి సహస్రనామ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం మహిళా భక్తులు బింది తీర్థం, అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. భట్టి ప్రోలులో మహిళా భక్తులు శోభాయాత్ర జరిపారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా, కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## రైల్వేస్టేషన్ వద్ద అన్నదానం

**రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద శ్రీ వాసవి సేవా మహిళా మండలి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమృత ధార పథకం కింద అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు పొన్నూరు గౌరీరామకుమారి, మెడతాటి విజయ, వి.సుందరి, కె.మల్లేశ్వరి, తడవర్తి కనకవల్లి, కాళేపల్లి కృష్ణకుమారి, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలి

**పిట్టలవానిపాలెం,ఫిబ్రవరి01,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి పై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, పార్టీలకతీతంగా రాజకీయాల నుంచి బహిష్కరించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్



అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఆదివారం అమె మాట్లాడుతూ చట్టం ముందు ఎవరు అతీతులు కారని చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వాళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడు చూస్తున్నారన్నారు. అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలకు పోలీసులు అరెస్టు చేయడం చట్టం తన పని తను చేసుకుపోతుందనుటలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శమన్నారు. రాష్ట్రంలో మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తున్న వైసీపీ నేతలు. రాజకీయాన్ని కలుషితం చేస్తూ గొడవలు, హత్యలకు వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారన్నారు. అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన అంబటి నైనను మరి ఇతర గ్రామస్థాయి మరియు రాష్ట్రస్థాయి నాయకులను కూడా ముందు ముందు అందరినీ చట్టం ప్రకారం శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ, మహిళలను గౌరవించే పార్టీ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిన పార్టీ అన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర తరపున బాపట్ల పార్లమెంట్ నాయకులు, ప్రజల తరపున ఈ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటివి మరల పునరావృత్తమైతే సహించేదిలేదన్నారు.

## వికసిత్ భారత్‌కు దిక్సూచి కేంద్ర బడ్జెట్

**బాపట్ల,ఫిబ్రవరి01,ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ దేశ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే విధంగా రూపకల్పన చేయబడిందని బీజేపీ బాపట్ల జిల్లా మాజీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలోఆదివారం ఆయన మాట్లాడుతూ వరుసగా 9సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన



ఘనత ఆమెకు దక్కుతుందని అన్నారు. రైతులు, యువత, మహిళలు, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించ బడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. మౌళిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, పరిశ్రమల ప్రోత్సాహం, సామాజిక సంక్షేమ పథకాల అమలుకు ఈ బడ్జెట్ బలమైన పునాది వేస్తుందని ఆయన వివరించారు. వికసిత్ భారత్ - 2047 లక్ష్య సాధనకు ఈ బడ్జెట్ కీలకంగా నిలుస్తుందని అన్నారు.

## మత్స్యకారుల వృత్తి పరికరాల కొనుగోలుపై 75 శాతం రాయితీ కల్పించాలి

**రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రానికి అత్యధిక శాతం ఆదాయం మత్స్య సంపద ద్వారానే లభిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ఫిషర్మెన్



కాంగ్రెస్ పార్టీ కోపనాతి నాగబాబు చెప్పారు .ఆదివారం ఆయన మాట్లాడుతూ సముద్రం వేటకు వెళ్ళే మత్స్యకారుల బోట్లు,వలలు,ఇతర సామగ్రి కొనుగోలుకు సంబంధించి 75 శాతం రాయితీ కల్పించాలని యానంలోని మంత్రి మల్లాడి కృష్ణారావు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారని చెప్పారు. రేపల్లె తీరప్రాంతంలో పర్యటించిన మంత్రి మల్లాడి కృష్ణారావు సోదరుడు మల్లాడి సత్తిబాబు మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి మత్స్యకారుల అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకున్నారని నాగబాబు వెల్లడించారు. మల్లాడి సత్తిబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుళ్ళూరి నారాయణరావు, ఎం.అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో ఆర్టీసీ కంట్రోలర్ మృతి

**రేపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రేపల్లె ఆర్టీసీ డిపోలో కంట్రోలర్ విధులను నిర్వహిస్తున్న కండక్టర్ బెజ్జం కిషోర్(58) ఆదివారం తీవ్ర గుండెపోటుతో మృతి చెందారు. వీరికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కిషోర్ మృతి పట్ల ఆర్టీసీ అధికారులు, ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన



భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## రైతులు పండించిన పంటను నిల్వ చేసుకునేందుకు గోదాములు నిర్మించాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః** వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునేందుకు గోదాములు నిర్మించాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. మండలంలోని నిజాంపట్నం, కూచినపూడి, అడవులదీవి, ప్రజుం, ఆముదాలపల్లి, బావాజీపాలెం, పల్లపట్ల, ముత్తుపల్లి, దిండి తదితర గ్రామాలలో సుమారు 13 వేల ఎకరాలలో వ్యవసాయం జరుగుతుంది. ఆయా గ్రామాల్లో వరి, వేరుశనగ, మినుము, పెసర, మొక్కజొన్న వంటి పంటలను సాగుచేస్తుంటారు. వరి పంటను సుమారు 12 వేల ఎకరాలలో సాగు చేస్తుండగా వేరుశనగ 1300 ఎకరాలలో సాగు చేస్తుంటారు. మొదటి పంటగా వరి సాగు చేస్తుంటారు. రెండో పంటగా మినుము, వేరుశనగ, మొక్కజొన్న, పెసర వంటి పంటలను సాగు చేస్తుంటారు. వరి కోతల అనంతరం పంట పొలాలలోనే కుప్పలుగా వేస్తుంటారు. రెండో పంట మినుము, పెసర, మొక్కజొన్న, వేరుశనగ కోసిన వెంటనే వరి కుప్పలను వేయటం ఆనవాయితీ. అయితే వరి కుప్పలు కోసిన వెంటనే పంటను నిల్వ చేసుకునేందుకు రైతులకు గోదాములులేక వెంటనే విక్రయిస్తుంటారు. పంటకు గిట్టుబాటు ధర ఉన్నాలేకున్నా కుప్పనూర్చిన వెంటనే విక్రయిస్తుంటారు. కొద్దిమంది రైతులైతే ధాన్యాన్ని తమ ఇంటి వద్ద పురులు కట్టి నిల్వ ఉంచుతారు. రేటు వచ్చాక విక్రయిస్తుంటారు. అధిక శాతం మంది రైతులు ధాన్యం నిల్వ ఉంచుకునే వీలులేక విక్రయిస్తుంటారు. మండలంలో వరి పంట ఎకరాకు 30 నుంచి 40 బస్తాల వరకు పండుతుంది. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలనుకునేవారు చెరుకుపల్లి, రేపల్లె వంటి ప్రాంతాలకు వెళ్ళి అక్కడ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో ఉన్న గోదాములలో నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సుమారు 15 నుంచి 25 కిలోమీటర్ల దూరం వరకు రైతులు తమ పంటను రవాణా చేసి అక్కడ గోదాములలో నిల్వ చేసుకోవాలి. ఇది ఆర్థికంగా రైతుకు ఎంతో భారం. చేసేదేంలేక అధిక శాతం మంది రైతులు తమ పంటలను నిల్వ చేసుకునే అవకాశంలేక విక్రయిస్తుంటారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో గోదాములు నిర్మిస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. వరి ధాన్యాన్ని ఆ గోదాములలో నిల్వ ఉంచుకుని గిట్టుబాటు ధర లభించిన సమయంలో విక్రయించుకుంటే రైతుకు లాభం చేకూరుతుంది. కనీసం రైతు నష్టపోకుండా ఉంటాడు. ఇకనైనా మండలంలోని రైతులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గోదాములు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాజకీయ అకారణ దూషణలు తగదు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** రాజకీయాలలో ఎదిగేందుకు వక్రమార్గాన్ని (ఉన్నత స్థాయి నాయకులను అకారణంగా దూషించి తద్వారా లబ్ది పొందాలని చేసే శునక ప్రయత్నాలు) ఎంపికచేసుకునే నాయకులకు అంబటి రాంబాబు లాంటి వారి వ్యవహారం గుణపాఠం నేర్పుతుందనీ శ్రీ వికాస్ విద్యాసంస్థల అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దాసరి రాజా మాస్టారు అన్నారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై దాసరి రాజా మాస్టర్ మాట్లాడుతూ ఏది ఏమైనా చంద్ర బాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ,లోకేశ్ , కేంద్ర మంత్రి వర్యులు డా!!పెమ్మసాని చంద్ర శేఖర్ లాంటి నిబద్ధత కలిగిన నాయకులను అకారణంగా దూషించ డాన్ని తీవ్రంగా వ్యతిరేకించాల్సిన నైతిక బాధ్యత మనందరిపైనా ఉందనీ ఆయన పేర్కొన్నారు

## కన్నుల పండువగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామివార్ల కళ్యాణం

**కొల్లివర,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామివార్ల కళ్యాణ మహోత్సవం మండలంలోని వివిధ గ్రామాలలో కన్నుల పండువగా నిర్వహించారు. దీనిలో భాగంగా



మండల కేంద్రం కొల్లిపర కృష్ణానది వద్దున వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామి వారి ఆలయం వద్ద స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ, భక్తులు ఘనంగా నిర్వహించారు. పుణ్యదంపతులు స్వామి వార్లకు తలంబ్రాలు పోసారు. కళ్యాణ మహోత్సం తిలకించటానికి లంకగ్రామాలు, కొల్లిపర, కొత్తబొమ్మువానిపాలెం, బొవ ఝ్మువానిపాలెం, గుడిబండివారిపాలెం, శివలూరు, అత్తోట ,దావులూరు, తూములూరు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివార్ల కళ్యాణ మహోత్సవం తిలకించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఆలయకమిటీ వారు సౌకర్యాలు కల్పించారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇదే తరహాలో మండలంలోని మున్నంగి, వల్లభాపురం గ్రామాలలో కూడా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామివార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాలకు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మునిసిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త):** పట్టణపరిధిలో పారిశుధ్య పనులు పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేసిన మున్సిపల్



ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు. ఆదివారం పట్టణంలోని 32 వార్డులోని యడ్ల లింగయ్య కాలనీ జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆ ప్రాంతంలో రైల్వే ట్రాక్ క్రింద కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నందున ఆ ప్రాంతం గుండా మురుగు నీరుపారుదల జరిగే ప్రధాన కాలువలో నీటిపారుదలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తోడుతున్న పనులను పరిశీలించారు. మురుగునీరు నిల్వ ఉండి రోడ్లపైకి చేరకుండా జాగ్రత్త వహించాలని సిబ్బందికి సూచించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం : నూతన కమిటీ

**బాపట్ల, ఫిబ్రవరి1. ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం స్థానిక తాసీల్దారు కార్యాలయంలో అత్యంత పారదర్శకంగా జరిగాయి. జిల్లా ఎన్నికల అధికారి ఆర్.డబ్ల్యూఎస్. మన్సూర్ బాషా పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా బాపట్లకు చెందిన పి. సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యుల వివరాలు: మొత్తం 26 మందితో కూడిన భారీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వారిలో ముఖ్యులు జిల్లా అధ్యక్షునిగా పి.సుధీర్ (బాపట్ల) అసోసియేట్ అధ్యక్షులు, టి.ఎన్.వి.ఎస్.కృష్ణవేణి (వేటపాలెం) ప్రధాన కార్యదర్శిగా, ఎస్.కె. మునీర్ (చిన్నగంజాం)కోశాధికారిగా బి.నాగరాజు (చెరుకుపల్లి) ఉపాధ్యక్షులుగా డి.సత్యనారాయణ (బాపట్ల), డి.సత్యకుమార్ (కొల్లూరు), పి.కృష్ణ ప్రసాద్ (ఇంకొల్లు), వి.ఆనంద బాబు (అమర్తలూరు), వి.శివ నాగరాజు (కర్లపాలెం). జాయింట్ సెక్రటరీలుగా టి.వీరస్వామి (చీరాల), డి.రాజేష్ బాబు (చుండూరు), జె.నాగాంజనేయులు (పి.వి. పాలెం), డి. బుల్లి బాబు (కారంచేడు), కె. రామకృష్ణ రెడ్డి (బాపట్ల). ఆర్గనైజింగ్ సెక్రటరీలు: వి. చిట్టి బాబు (భట్టిప్రోలు), ఎ.వి. సుబ్రహ్మణ్యం (మార్టూరు), డి.వి. కృష్ణరెడ్డి (చీరాల), జె. కోటేశ్వరరావు (నగరం), ఆర్. నాగమల్లేశ్వరరావు (రేపల్లె). మహిళా



కార్యదర్శులు: పి.నాగలక్ష్మి (నిజాంపట్నం), కె. సుజాత (పర్చూరు), కె. కల్యాణి (వేమూరు). ఇతర సభ్యులు: వెబ్ బ్రాడ్‌కాస్టింగ్ సెక్రటరీగా డి. సుధీర్, క్రీడల కార్యదర్శిగా ఎ.గోపి కృష్ణ, స్టేట్ ఈసీ మెంబర్లుగా పి. తులసి రావు, బి.ప్రేమ్ కుమార్‌లు ఎన్నికయ్యారు. సమస్యల పరిష్కారానికి కృషి:ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పి. సుధీర్ మాట్లాడుతూ.. గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తమ కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రెవెన్యూ యంత్రాంగానికి, ప్రజలకు మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తా మని ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను తోటి ఉద్యోగులు అభినందనలతో ముంచెత్తారు.

## వైభవంగా శ్రీ పంచముఖ ఆంజనేయుస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తెనాలి టౌన్, ఫిబ్రవరి1, (ప్రభాతవార్త):** పట్టణంలోని షరాఫ్ బజార్ లో వేంచేసిన శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఎంతో కన్నుల పండుగగా శోభాయమానంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నాలుగవ రోజు ఆదివారం శ్రీ స్వామివారికి ఉదయాన్నే విశేష పూజలు, మంగళహారతులతో, వైఖానస ఆగమము ప్రకారం పంచాక్షరినిక దీక్షతో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ స్వామివారికి, శ్రీ ఉష్ట్ర వాహనసేవ నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గత మూడురోజులుగా జరుగుతున్న శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను, ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి మరియు ఆర్.వి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో అత్యంత వైభవంగా వైఖానస ఆగమం ప్రకారం, పంచాహినక దీక్షతో, శాస్త్రక్తంగా



నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి హరిప్రసాద్ తెలిపారు. అనంతరం సాయంత్రం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి రథోత్సవం కన్నుల పండుగగా, అశేష భక్తజన వాహిని సమక్షంలో, పట్టణంలోని పురవీధుల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి, కానుకలు సమర్పించారు.

## ఏడాది పాలనలోనే అపకీర్తిని మూటకట్టుకున్న ఏకైక అధ్యక్షుడు ట్రంప్

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త :** ఏడాదిపాలనలోనే ట్రంప్ విచిత్ర విన్యాసాలతో అమెరికా బయట,లోపల అపకీర్తిని మూటకట్టుకున్న ఏకైక అధ్యక్షుడిగా నిలిచిపోయారన్నది వాస్తవమని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. చర్చాగోష్టిలో విశ్రాంత ఉపాధ్యాయులు వి.సత్యన్నారాయణ మాట్లాడుతూ అమెరికా ఫస్ట్ నినాదంతో ఎన్నికల్లో గెలిచి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారం చేపట్టిన డోనాల్డ్ ట్రంప్ తొలిరోజునుంచే వివాదాలు,సంచలనాలకు తెరతీశారన్నారు. వలసల మీద ఎక్కువగా కేంద్రీకరించి మిలటరీని ఉపయోగించి ఇల్లిల్లు సోదాలు నిర్వహించి వారిని సైన్యపు విమానాల్లో కుక్కిమరీ,కొందరికైతే కాళ్ళు చేతులకు గొలుసులు బిగించి స్వదేశాలకు పంపారన్నారు. జనవిజ్ఞాన నాయకుడు చలమారెడ్డి మాట్లాడుతూ హెచ్1 వీసాల జారీలో మారిటోరియం విధించి అడ్డగోలు నిబంధనలతో యువత భవిష్యత్ అడ్డుకున్నారని సుంకాల విధింపు విధానంతో 25నుండి 200శాతం దాకా సుంకాలు విధించి అన్ని దేశాలను ఆందోళనలో పడేశాడన్నారు.

# వైకల్యాన్ని జయించి స్ఫూర్తిగా నిలిచిన రచయిత్రి సాయి జ్యోతికు సత్కారం

**మంగళగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు, అంధ రచయిత్రి చింతక్రింది సాయి జ్యోతి రచించిన చేయి వీడని చెలిమి నవలను ఇటీవల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా



ఆదివారం ఏపీఎంఎస్ఐడిసి ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావును వారి కార్యాలయంలో రచయిత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. అంధురాలైన సాయి జ్యోతి మొబైల్‌లోని వాయిస్ ఇన్‌పుట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రచనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె రచించిన చేయి వీడని చెలిమి నవల ప్రతిని ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు అందజేశారు. వైకల్యాన్ని జయించి తన ప్రతిభతో యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన సాయి జ్యోతిని ఛైర్మన్ హృదయపూర్వకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని నవలలు, కవితలతో గొప్ప సాహిత్య ఆవిష్కరణలు చేయాలని, ఎందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో సాయి జ్యోతి చేస్తున్న రచనలు ఈనాటి యువత జీవితాలపై సానుకూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. అటు జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ, ఇటు సాహిత్య రంగంలోనూ ఆసక్తితో రాణించడం హర్షణీయమని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తన ప్రతిభను తీసుకువెళ్లాలని రచయిత్రి కోరగా, ఆమె ప్రతిభకు తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో ప్రభుత్వం తరపున మరింత ప్రోత్సాహం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# జేకేసీ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైన టీ10 క్రికెట్ టోర్నమెంట్

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచే యువతే రేపటి సమాజానికి ఆదర్శమని మాజీ ఎమ్మెల్సీ, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ డా. రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని ప్రముఖ జేకేసీ కళాశాల మైదానంలో ఖఏ.పీ పవనిజం అసోసియేషన్ఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ10 (టి 10) క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఆదివారం నాడు అట్టహాసంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు (ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో) జరగనున్న ఈ టోర్నమెంట్ పోటీలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ డా. రాయపాటి శ్రీనివాస్ మరియు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వాన్ని అలవర్చుకోవాలని క్రీడాకారులకు సూచించారు. పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ ఏ.పీ పవనిజం అసోసియేషన్ యువత కోసం ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



అనంతరం అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకుని, బ్యాటింగ్ చేసి ఉత్సాహపరిచారు. ఈ టోర్నమెంటులో గుంటూరు జిల్లా వ్యాప్తంగా 24 జట్లు పాల్గొన్నాయని, విజేతలకు నగదు బహుమతులను ప్రశంసా పత్రాలను చివరి రోజు అతిథుల చేతుల మీదుగా అందించనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు ఏ.పీ పవనిజం అసోసియేషన్ అధ్యక్షులు . మోహన్ గోపికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపుత్ర సత్యం సింగ్, రావిపాటి సాయి, మత్తు లక్ష్మయ్య, ఆనంద్, వినోద్, వినయ్, అంజి, యశ్వంత్, సుమంత్, భరత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమష్టి కృషితో సమస్యలకు పరిష్కారం

## -ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్

**గుంటూరు విద్య ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ఉద్యోగులు సమష్టిగా ఉంటే సమస్యలు సత్వరం పరిష్కరించే అవకాశం కలుగుతుందని ఏపీ ఎన్జీవో, ఏపీ జెఏసి అధ్యక్షులు విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఆదివారం హిందూ కళాశాల



హైస్కూల్ సమావేశ మందిరంలో స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యాశాఖలో కీలక భూమిక పోషించే మినిస్ట్రీయల్ ఉద్యోగులు సమస్యలు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, సిబ్బంది కొరత వల్ల ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి ఇక్కడ ఉద్యోగుల నియామకం చేయకపోవడంతో పని విభజన లో ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా పదోన్నతులు లేక ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆయా సమస్యలు పరిష్కరించేందుకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంది అన్నారు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని అయితే ఉద్యోగులు ఇందుకు సహకారం అందించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్జెడి డీఈఓ కార్యాలయాల్లో మినిస్ట్రీయల్ విభాగం ఉద్యోగులు 1500 మందికి పైగా ఉన్నారని వారి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం, పదోన్నతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులంతా ఏకతాటిపై నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు. ఏపీ ఎన్జీవో ఇందుకు సంఘీభావం తెలియజేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డివి రమణ మాట్లాడుతూ న్యాయపరమైన డిమాండ్స్ ప్రభుత్వం పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మకుమారి, శ్రీనివాసరావు, స్వాములు ,కే శ్రీనివాసు, వేణుగోపాలరావు వెంకటప్పయ్య, రాజేంద్ర ,ముత్యాల నాయుడు సత్యనారాయణ, రవి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వజ్ర బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద వయస్సులో వచ్చే నేత్ర సంబంధిత వ్యాధులు,చర్మవ్యాధులు పట్ల అవగాహన కలిగా ఉండాలి

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త :** 60సంవత్సరాలు వయస్సు తర్వాత వచ్చే కంటి, చర్మ సంబంధిత వ్యాదులు సహజంగా వస్తుంటాయని ఆయా వ్యాధులపై అవగాహన కల్గిఉండాలని, అవగాహన సంస్థ ఆరోగ్యసభలో పాల్గొన్న వ్యాధి నిపుణులు డాక్టర్ రాహుల్ కృష్ణ,డాక్టర్ శ్రావణీలు మాట్లాడుతూ అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో చర్మవ్యాధులు, నేత్ర సంబంధిత సమస్యలపై ఆరోగ్యసభ జరిగింది. డాక్టర్ రాహుల్ కృష్ణ మాట్లాడుతూ చర్మవ్యాధులు ఇన్ఫెక్షన్, అలర్జీ రోగ నిరోధక శక్తి సమస్యలు, జన్యుపరమైన సమస్యల వల్ల వస్తాయన్నారు. చర్మం పొడిబారటం, పగుళ్ళు రావడం, దురదలు జరుగుతుంటాయని వాటిని గమనించి వెంటనే చర్మవ్యాధి నిపుణులను సంప్రదించాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు చర్మవ్యాధులు మొదలైతే తొందరగా తగ్గకపోవచ్చు జాగ్రత్తగా ఉండాలన్నారు. నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ బయట ప్రపంచానికి మీరు బంధం ఏర్పరిచే పంచేంద్రియాలు కన్ను అన్నిటికన్నా ముఖ్యమైన విషయాన్ని గుర్తించి నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధారణంగా పెద్దవయస్సు వారిలో కాటరాక్ట్, గ్లుకోమా, టినోపతి, చత్వారం, ఇన్ఫెక్షన్ లాంటి సమస్యలు వస్తుంటాయన్నారు. సమస్యలను తేలిగ్గా తీసుకోకుండా వెంటనే డాక్టర్ను సంప్రదించి తగిన వైద్యం



తీసుకుంటే కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. సభలో నేత్ర, చర్మ సమస్యలకు సంబంధించి సభ్యులు లేవనెత్తిన సందేహాలను డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రాహుల్ ప్రశ్నలు నివృత్తి చేశారు. అనంతరం అవగాహన సంస్థ సభ్యులు ఇరువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. సభలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ సౌమ్య, యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్‌లు ప్రసంగించారు.

# శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

**మంగళగిరి, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** మంగళగిరి మండలం, నిడమర్రులోని పద్మశాలీయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి-అమ్మవార్లకు అక్షింతలు సమర్పించి, కళ్యాణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, భావనాఋషి స్వామివారి కృపతో సమాజంలో సద్భావన, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్



పర్వతం మధుసూదన్ రావు, పద్మశాలీయ సేవా సంఘం పెద్దలు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం

**గుంటూరు విద్య ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** రెడ్డిపాలెం ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మ వారి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా



జరిగింది. 14 వ వార్షిక మహోత్సవంలో భాగంగా త్రయాహ్నిక దీక్ష మూడవ రోజు 20 మంది జంటలు సామూహిక కళ్యాణం లో పాల్గొన్నారు, ప్రధాన అర్చకులు గంగరాజు గోపి కృష్ణ శర్మ మరియు వేద పండితుల సమక్షంలో కన్నులవిందుగా నిర్వహించారు, ప్రముఖ ప్రవచన కారులు నోరి శ్రీరామ్ ప్రవచనం వేలాది మంది భక్తులను అలరించింది. గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నేత డాక్టర్ టీవీ రావు, కార్పొరేటర్ బాలాజీ కూటమి నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు, కమిటీ సభ్యులు అందరికీ శేష వస్త్రం, అమ్మవారి మెమ్మొంటో అందించారు, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో 10 వేల మందికి అన్నదానం చేశారు. గౌరవ అధ్యక్షుడు ఈదా సాంబిరెడ్డి అధ్యక్షుడు గాదె సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ శర్మ, కమిటీ సభ్యులు కంది సంజీవరెడ్డి ఈదా పరశురామి రెడ్డి, అంచూరి సాంబిరెడ్డి, నర్సి రెడ్డి యరసాని రోసిరెడ్డి, పిట్టల శ్రీనివాస్, కోట వెంకటేశ్వర రెడ్డి, కనికిరెడ్డి సీతారామిరెడ్డి, మారెళ్ల సీతారామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

**గుంటూరు విద్య, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అఖిల భారత విద్యా హక్కు వేదిక పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 1 ఫిబ్రవరి 2026 ధర్నా చౌక్ విజయవాడ నందు జరిగిన ప్రజా ధర్నా విజయవంతమైనట్లు గుంటూరు జిల్లా ఏపీటీఎఫ్ జనరల్ సెక్రటరీ కె. నరసింహారావు తెలియజేసారు. ఈ ధర్నా కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ విద్యాపరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక కేంద్ర విద్యావిధానం ఎన్ ఇ పి 2020 పేరుతో మత ఉన్మాదన్ని, మనువాదాన్ని ప్రోత్సాహిస్తూ, చరిత్రను వక్రీకరించి విద్యలో కాషాయికరణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దీనిస్థానంలో ప్రభుత్వం లౌకిక, ప్రజాతంత్ర, స్వతంత్ర, శాస్త్రీయ విద్యావిధానాన్ని తీసురావాలని డిమాండ్ చేసారు. ఎపిటిఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి. పి. పి పేరుతో ప్రైవేటు పరం చేయడం బదుగు బలహీన విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమేనని, విద్యను ఉమ్మడి జాబితా నుండి రాష్ట్ర జాబితా కు మార్చాలని, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20గా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలనీ, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల గరిష్ట పనిభారాన్ని 32 పీరియడ్స్ మాత్రమే ఉండాలని, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలన్నిటిలో మాతృభాషా మాధ్యమాన్ని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు కేటాయింపులు 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేసారు.

# ప్రైవేటు ఉపాధ్యాయ సంఘ నేతలకు గౌరవ పురస్కారాలు

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** తులసి విష్ణు ప్రసాద్ (అప్పుస్మా, రాష్ట్ర అధ్యక్షుడు), నాయుడు





చక్రనాగ్ (అప్పుస్మా, గుంటూరు జిల్లా అధ్యక్షుడు ) నేషనల్ స్కూల్ లీడర్స్ సమ్మిట్ 2026 లో హిస్ ఎక్సలెన్సీ, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ప్రదానం చేసిన ప్రతిష్ఠాత్మక టైమ్స్ ఆఫ్ ఇండియా అవార్డును అందుకున్నారు . ఇది అచంచలమైన అంకితభావం, దార్శనిక నాయకత్వం మరియు జీవితాలను మరియు భవిష్యత్తులను రూపొందించడంలో విద్య యొక్క పరివర్తన శక్తికి ఒక అద్భుతమైన నిదర్శనం. ఈ అవార్డును స్వీకరించిన శుభ సందర్భంలో వారికి పిటి ఎల్ పి యు, రాష్ట్ర అధ్యక్షులు కె. బాబ్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కోశాధికారి, రాష్ట్ర నాయకులు మరియు హర్ష ఐ ఐ టి మెడికల్ అకాడమీ, మేనేజింగ్ డైరెక్టర్, ఎస్. శ్రీనివాస రెడ్డి గుంటూరు, ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసినారు.

# ఈర్ల గంగమ్మకు ప్రత్యేక పూజలు

**బల్లికురవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని భక్తుల పాలిట కొంగుబంగారమై బాసిల్లుతున్న ఈర్ల గంగమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. సంతమాగులూరు సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పెంట్యాల వెంకట సుబ్బారావు తన మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ పూజారి చల్లగుండ్ల శ్రీనివాసరావు అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరణ చేశారు. అన్న సంతర్పణ కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి మలినీడి గోవిందరావు, సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, అద్దంకి డీసీ ఉపాధ్యక్షులు కోయ పేరయ్య, మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, సంతమాగులూరు సీఐ కాకుమాను వెంకటరావు దంపతులు, మార్టూరు సీఐ శేషగిరిరావు, ఎస్సైలు యామినేని నాగరాజు, పట్టాభి రామారావు, షేక్ సైదాలు, ఈ కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు. అద్దంకి, సంతమాగులూరు, మార్టూరు, సర్కిల్ పరిధిలోని పలువురు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎంఎస్ఎంఇలకు రు.10,000లతో ప్రత్యేక గ్రోత్ ఫండ్

**విజయవాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఎంఎస్ఎంఇల కోసం రు.10,000లతో ప్రత్యేక గ్రోత్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ అధ్యక్షులు హానరరీ ప్రెసిడెంట్ బాయన వెంకటరావు తెలిపారు. భారతదేశ బడ్జెట్ 26-27లో ఎంఎస్ఎంఈ రంగ ముఖ్యాంశాలను ఆయన విశ్లేషిస్తూ వేగంగా ఎదగదల సమస్థల టెక్నాలజీ అప్డేడేషన్, విస్తరణ స్కేలప్, ఎగుమతులు కోసం మరియు ఆత్మనిర్బర్ భారత్ ఫండ్ కు ..4,000 కోట్ల అదనపు నిధులు కేటాయించారన్నారు. దీని ద్వార ఈక్విటీ/ రిస్క్ క్యాపిటల్ అందుబాటు పెరుగుతుందన్నారు. లిక్విడిటీ వర్కింగ్ క్యాపిటల్ సపోర్ట్ మరియు క్యాష్ ఫ్లో సమస్యలు తగ్గటము కోసము. ట్రేడ్ రిసీవబుల్ డిస్కౌంటింగ్ బలోపేతం అనగా పెద్ద కంపెనీలు, సిపిఎస్ఇలు ఎంఎస్ఎంఇలకు చెల్లించాల్సిన బిల్లులను వేగంగా డిస్కౌంట్ చేయించుకోవచ్చునన్నారు.



# శ్రీగంగమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొన్న బూచేపల్లి, దద్దాల

**కనిగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** చీమకుర్తి మండలం రామతీర్థంలో కొలువై ఉన్న శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన అమ్మవారి మొక్కుబడి పొంగళ్ళు కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లాపార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. మన్నం శ్రీధర్‌బాబు, మన్నం హరికృష్ణ, మన్నం రామకృష్ణ కుటుంబ సభ్యులు అమ్మవారికి మొక్కుబడిగా పొంగళ్ళు సమర్పించారు. హాజరైన నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యులు కరణం బాలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదేన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, ద్వారశిల శేషిరెడ్డి, రమేష్‌రెడ్డి, టి.రాజారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై వెంటనే స్పందన అధికారుల ఫీల్డ్ విజిట్

**కనిగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించారు. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి ఇబ్బందులపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఫీల్డ్ స్థాయిలో పరిశీలన చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం చర్యలు వేగవంతమయ్యాయి. స్థానిక ప్రజలు సమస్యలను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్‌కు సమాచారం అందించారు. దీనిపై స్పందించిన కమీషనర్ శ్రీధర్ సంబంధిత సిబ్బందితో కలిసి 11వ వార్డులో ప్రత్యక్షంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. పని చేయని వీధి దీపాలను మరమ్మత్తు చేయడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, పారిశుధ్య పనులను క్రమబద్ధంగా నిర్వహించడం వంటి అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వార్డు అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, క్లస్టర్ ఇన్‌చార్జి బుల్లా బాల బాబు, బూత్ ఇన్‌చార్జిలు షేక్ ఖాదర్ వలి, లాల్ భాష, బాలకృష్ణ(ఆర్ఎంపీ), షేక్ చిన్న ఖాశీం పీర, నాగ పాతూరు, నరేష్ ముత్యాల, మార్కెట్ యార్డు డైరెక్టర్ జయంపు సాలెమ్మ, వార్డు కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ కోటేశ్వరరావు ఆశయాలు నెరవేరుస్తాం

## పికెఆర్ అండ్ కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ స్వర్గం పుల్లారావుఐఆర్ఎస్

**గుంటూరు విద్య ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** తమ తల్లిదండ్రుల పేరున స్థాపించిన పులిపాటి కోటమ్మ, రామయ్య డాక్టర్ కోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డాక్టర్ కోటేశ్వరరావు కలలు కన్న ఆశయాలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని ట్రస్టు వైస్ చైర్మన్ స్వర్గం పుల్లారావు, ఐఆర్ఎస్ పేర్కొన్నారు. ప్రముఖ సంఘ సేవకులు, మహాదాత డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు స్మృతి సభ స్థానిక వల్లూరివారి తోట పీకేఆర్ అండ్ కేఆర్ ట్రస్ట్ భవనంలో నిర్వహించారు.



ట్రస్టు సభ్యులు తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన ట్రస్టు ప్రెసిడెంట్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ గొప్ప ఆశయాలతో డాక్టర్ కోటేశ్వరరావు ఏర్పాటుచేసిన ట్రస్టు ద్వారా పేద విద్యార్థిని విద్యార్థులకు కావలసిన వసతి ఉచిత భోజన సౌకర్యాలు అందజేసేందుకు నిజాయితీగా, కేవలం సేవా దృక్పథంతో మాత్రమే తమ ట్రస్టు సభ్యులు కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు కోట సత్యం, జిసిహెచ్ వీరయ్య, విజేత వాసుదేవరావు, మసనం దామోదర్ ఏడుకొండలు, ,హైకోర్టు అడ్వకేట్ సంజీవరెడ్డి, యువ న్యాయవాది పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

# తెదేపా జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ జన్మదిన వేడుకలు

**గంపలగూడెం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు, ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా రైతు సంఘం నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు



గంపలగూడెం తోటమూల వై జంక్షన్ లో భారీ కేక్ కట్ చేసి అనురాధకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనురాధ నాయకత్వం, క్రమశిక్షణ, నిబద్ధత పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరిని సత్కరించిన జిల్లా గవర్నర్ వేణు

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** వాసవి క్లబ్స్ అభ్యున్నతకు పాటుపడుతున్న వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాదరావును వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ అమరా వేణు తదితరులు సత్కరించారు. ఆదివారం నాడు చీరాలలో జరిగిన జిల్లా లోని వాసవి క్లబ్స్ అధికారులు శిక్షణా కార్యక్రమంలో ఈ సందర్భంగా ప్రసాదరావును సత్కరించారు. జిల్లాలో నూతన క్లబ్స్ మద్దిపాడు, కొండపి కేంద్రాల్లో ఏర్పాటులో విశేష కృషి చేసినందుకు గాను జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాదరావును వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ అమరా వేణు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మామిడి శ్రీనివాసరావు, నవ నిర్మాణ కోచ్ పరశు నాగరాజు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్స్ కొంజేటి సురేష్‌బాబు, కనుమర్లపూడి హరిప్రసాద్, గార్లపాటి బ్రహ్మానందం, వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, వేమూరి నాగమణి, మద్దిపాడు వాసవి క్లబ్ అధ్యక్షులుగా గుగ్గిలం సోమశేఖర గుప్త, కొండపి వాసవి క్లబ్ అధ్యక్షులు పద్మనాభుని శ్రీనివాసరావు తదితరులు ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ అమరావేణు ప్రమాణ స్వీకారం చేయించారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్

**దర్శి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** యూనియన్ బడ్జెట్ 2026 వికసిత్ భారత్ లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, ఆర్థిక వృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళల సాధికారిత, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు మధ్య తరగతికి పన్ను రాయితీలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా ఈ బడ్జెట్ కీలకంగా ఉంది. ఐటీ, ఫార్మా, బయోఫార్మా రంగాలకు ప్రోత్సాహం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఊతం కలిగించేలా ఇది దేశ పురోగతికి మరో బలమైన అడుగుగా నిలుస్తుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణ పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు

**బల్లికురవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై మండలంలోని కొప్పెరపాడు దాబా హోటల్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన స్థలానికి సమీపంలో ఉన్న వికలాంగుల సంఘం అధ్యక్షులు దమ్ము అంజయ్య సత్వరం స్పందించి గాయపడ్డ వారికి వెంటనే వైద్య చికిత్స అందేలాగా తమ వంతు బాధ్యతను నెరవేర్చారు. గాయపడ్డ వారిలో అద్దంకి మండలం గోవాకు చెందిన ధనరాజుపల్లి సాంబయ్య, ఇంద్ల విష్ణు రోజువారి కూలి పనులలో భాగంగా ఈ ఆదివారం కూడా పనులకు వచ్చారు. పనులు ముగిసిన అనంతరం గోవాడకు వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సాంబయ్యకు తలకు గాయాలు కాగా, విష్ణుకి కాళ్లకు గాయాలు అయ్యాయి. సమీపంలోనే ఉన్న దమ్ము అంజయ్య మిత్రబృందం, తన్నీరు శ్రీను, అశోక్ ప్రమాద సమాచారాన్ని నాం హైవే అంబులెన్స్‌కి అందజేశారు. క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడ్డ వారి సమాచారిన్న గోవాడలోని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

# ప్రజా దర్బార్‌కు 50 అర్జీలు

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో ఆదివారం నాడు జరిగిన ప్రజా దర్బార్‌కు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 50 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా అర్జీదారులు తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వివరించి అనంతరం దరఖాస్తులను అందజేశారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, నూతన పెన్షన్‌లు తదితర వాటికి సంబంధించి అధికంగా అర్జీలు వచ్చాయి

